అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 05 అక్టోబర్ 2023 పేజీలు : 04

# గడ్డి తిన్నైనా.. బుద్ధి తెచ్చుకో జగన్..

## - 8వ రోజు రిలే దీక్షలో టిడిపి సీనియర్ నేత పిజెఆర్




పచ్చిగడ్డిని తినిపిస్తున్న దృశ్యాలు

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

పచ్చిగడ్డి తినైనా బుద్ధి తెచ్చుకో సీఎం జగన్ అని గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశంపార్టీ సీనియర్ నాయకులు పిజెఆర్ ట్రస్టు అధినేత పెరుమాళ్ల జీవానందరెడ్డి పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారాచంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుపై నిరసనగా పెరుమాళ్ల జీవానందరెడ్డి అనంతపురం తపోవనం ఆయన కార్యాలయంలో నిర్వహించిన రిలే దీక్షలు బుధవారం 9వ రోజుకు చేరుకుంది. ఈ రిలే దీక్షలకు గుంతకల్ పట్టణం, కసాపురం గ్రామ ప్రజలు సంఘీభావం తెలిపారు. మనిషికి సీఎం జగన్‌రెడ్డి మొహం ఏర్పాటు చేసి ఆంధ్రప్రదేశ్ ప్రజలు ప్లకార్డులు పట్టుకుని జగన్ రెడ్డికి పచ్చిగడ్డి తినిపించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పెరుమాళ్లజీవానందరెడ్డి మాట్లాడుతూ.. ఉన్నత విద్యావంతులు డిగ్రీలు పూర్తి చేసుకుని ఈ రోజు డిఎస్సీ నోటిఫికేషన్ పడుతుందని ప్రత్యేక హోదా తెచ్చి పరిశ్రమలు పెంచి ఆంధ్రప్రదేశ్‌లో సంపద పెంచుతానని ప్రగల్బాలు చెప్పి జగన్‌మోహన్‌రెడ్డి ఈ రోజు నిమ్మకు నీరెత్తినట్టుగా నాలుగు గోడల మధ్య కూర్చొని ఎవరికో అకౌంట్‌లోకి బటన్‌లు నొక్కుతూ సంపదను దోచిన సంపదను విభిన్న రూపాలలో పంపించుకుంటూ తనసైకో ఆనందాన్ని పొందుతున్నారని అదే విధంగా విద్యావంతులంతా పక్క రాష్ట్రానికి వలస పోతుంటే చూసి ఆనందిస్తున్నారని ఎంతో మంది మందుకు బానిస అయిపోయి అనారోగ్యాలపాలై ఇబ్బంది పడుతుంటే ఆరోగ్యపరమైన చర్యలు తీసుకోవాల్సిన బాధ్యతాయుతమైన పదవిలో ఉండి తానే ఈరోజు మద్యాన్ని విక్రయిస్తూ తన సొంత లాభాలను పెంచుకునే పనిలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నాలుగున్నర సంవత్సరాలు కాలయాపన చేశారన్నారు. ఆర్భాటమే తప్ప అభివృద్ధి లేదన్నారు. ఈ పచ ్చగడ్డి తినైనా బుద్ధి తెచ్చుకోవాలన్నారు. మా అధినాయకుడు బాబు వెంట మేమున్నామని ఆయన విడుదల అయ్యే వరకు మా పోరాటాలు ఆపే ప్రసక్తే లేదన్నారు. ఈ కార్యక్రమంలో మహేంద్ర, నర్సన్న, రామచంద్ర, రాధకృష్ణ, మస్తాన్, కిష్ణప్ప, శ్రీనివాసులు, ఫణేంద్ర భూపతి, మర్రిస్వామి, ఉరుకుంద, గోపాల్, సంజన్న, ఆనంద్, పులిశేఖర్‌గౌడ్, అజయ్‌గౌడ్, రమేష్, హరి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరం జగనన్న ఆరోగ్య సురక్ష

## - అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి



చిన్నారితో ఆప్యాయంగా ఎమ్మెల్యే అనంత

**అనంతపురం సిటీ, అక్టోబర్ 4 ప్రభాతవార్త**

పేదలకు వరంగా జగనన్న ఆరోగ్య సురక్ష నిలుస్తోందని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామి రెడ్డి పేర్కొన్నారు. అర్బన్ నియోజకవర్గ పరిధిలోని నారాయణపురం పంచాయితీ పరిధిలోని 3వ సచివాలయం వద్ద జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును నిర్వహించారు. అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డ క్యాంపును పరిశీలించి రోగులకు అందిస్తున్న వైద్య సేవనలు అడిగి తెలుసుకుని క్యాంపు ద్వారా అందుతున్న వైద్య సేవల గురించి ప్రజల అభిప్రాయాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అంగన్‌వాడీ స్టాల్స్‌ను పరిశీలించి ఆయా అంగన్‌వాడీల పరిధిలో విద్యార్థుల సంఖ్యను అడిగి తెలుసుకుని అంగన్‌వాడీ కేంద్రాలలో పిల్లల సంఖ్య పెరిగేలా తల్లి దండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతంలో వైద్య సేవలు పొందాలంటే సుదూరంలో ఉన్న ఆసుపత్రులకు వెళ్లాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతి ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటుచేస్తూ ప్రజల ముంగిటకే వైద్య సేవలు అందిస్తున్నారన్నారు. అదే విధంగా జగన్న ఆరోగ్య సురక్ష ద్వారా ముందస్తు పరీక్షలను నిర్వహిస్తూ ఏదైనా అనారోగ్య సమస్య ఉంటే ప్రభుత్వ ఆసుపత్రికి పంపించడమే కాకుండా ఉచితంగా మందులను సైతం అందిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగంజిల్లా అధ్యక్షులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ ఆలమూరు శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసిలు, ఖాజీ వలి, పురుషోత్తంరెడ్డి, నాయకులు ఉమ్మడి మధన్‌మోహన్‌రెడ్డి, మల్లెల వేణుగోపాల్, బి.మధన్‌మోహన్‌రెడ్డి, సత్యనారాయణ, రామాంజులు రెడ్డి, జయప్రకాష్‌రెడ్డి, జాఫర్‌వలి, పంచాయితీ కార్యదర్శి అశోక్‌బాబుతోపాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# వర్చువల్ విధానం ద్వారా ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు శంకుస్థాపన



వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి శంకుస్థాపన కార్యక్రమాన్ని వీక్షిస్తున్న కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, అధికారులు

**శ్రీసత్యసాయి జిల్లా, అక్టోబర్ 04, ప్రభాతవార్త ప్రతినిధి**

రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో రూ.2,958.69 కోట్ల వ్యయంతో నిర్మించిన 6 ఫుడ్‌ప్రాసెసింగ్ యూనిట్లు, 13సెకండరీ మిల్లెట్స్ ప్రాసెసింగ్‌యూనిట్లను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వర్చువల్‌విధానంద్వారా శంకుస్థాపన బుధవారం శంకుస్థాపనచేశారు. ఈ కార్యక్రమాన్ని పుట్టపర్తి కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పిఛైర్‌పర్సన్ బోయగిరిజమ్మ, మడకశిర ఎమ్మెల్యే తిప్పేస్వామి, మున్సిపల్ ఛైర్మన్ ఓబుళపతి, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఎ.వి.రమణారెడ్డి, కదిరి ఎంపిపి అమర్నాథ్ రెడ్డి, కంపెనీల అధికారులు జైపాల్ రావు, గురుప్రసాద్, మధుశా, కార్తిక కృష్ణ, పరిశ్రమల జీఎం చాంద్‌బాషా, జిల్లా వ్యవసాయాధికారి సుబ్బారావు, ఉద్యానవనశాఖఅధికారి చంద్రశేఖర్, జెడ్ఎం సోని, తదితర అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, శ్రీసత్యసాయి జిల్లా పరిధిలోని కదిరి మండలంలో పట్నంలో రూ.4.41 కోట్లతో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ప్రారంభించడం జరుగుతోందని, ఈ ప్రతిపాదిత యూనిట్ యొక్క స్థాపిత సామర్థ్యం రోజుకు ఆరు టన్నులుగా ఉందని, ఈయూనిట్ ద్వారా దాదాపు 20మందికి ప్రత్యక్షంగాను, 2వేలమందికి పరోక్షంగా ఉపాధిలభించించే అవకాశంఉన్నట్లు తెలియజేశారు. అలాగే సోమందేపల్లి మండలం గుడిపల్లి గ్రామంలో యునైటెడ్ ఇండస్ట్రీస్‌ఆటోమేటివ్ ప్లాస్టిక్ ప్రైవేటు కంపెనీ లిమిటెడ్ రూ.125 కోట్లతో ఏర్పాటుచేసేందుకు శంకస్థాపనచేశారు. ఈ పరిశ్రమకు ఏపిఐసిసి ఆధ్వర్యంలో 8.05 ఎకరాల భూమి స్థల సేకరణ చేయగా, అన్ని హంగులతో ఆరు నెలల తరువాత పరిశ్రమల అభివృద్ధిలోకి రానుందని, తద్వారా 750 మంది ఉపాధి లభిస్తున్నట్లు పేర్కొన్నారు.

మడకశిర మండలంలోని ఆర్ అనంతపురం ఎవరెస్ట్ కంపెనీ నిర్మాణం పనులకు కూడా ముఖ్యమంత్రి వర్చువల్ విధానం ద్వారా శంకుస్థాపన చేశారు. ఈ ఫ్యాక్టరీ కోసం 48.83 ఎకరాల స్థలసేకరణ చేయగా, రూ.250 కోట్ల పెట్టుబడితో సుమారు 600 మంది సిబ్బందితో 1 సంవత్సరం తరువాత ఉత్పత్తి ప్రారంభం కానున్నట్లు తెలియజేశారు. మిల్లె ప్రాసెసింగ్ యూనిట్ ద్వారా వివిధ రకాల చిరుధాన్యాలు, పిండి, గంజి, బేకింగ్, కుకీస్, మిల్లెట్ రేకులు, వెర్మిసెల్లీ, న్యూడుల్స్, ఫోర్టిఫైడ్ మిల్లెట్ వంటి మంచిమార్కెట్‌విలువ కలిగిన వివిధ అద్వితీయ ఉత్పత్తులను ప్రాసెస్ చేయడమే ఈ ప్లాంట్ యొక్క ముఖ్యలక్ష్యమన్నారు. రైతులందరూ చిరుధాన్యాల సాగుపై దృష్టి పెట్టి ఆరోగ్యవంతమైనసమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ కోరారు.

# నారా భువనేశ్వరి,నారా బ్రాహ్మణిలను కలిసిన టీడీపీనేతలు




నారా భువనేశ్వరి, నారా బ్రాహ్మణితో టీడీపీ నేతలు

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి, నారా లోకేష్ సతీమణి నారా బ్రాహ్మణి రాజమండ్రిలో మర్యాద పూర్వకంగా టిడిపి అధినేత చంద్రబాబుకి మద్దతుగా అనంతపురం దర్గా నుంచి పెనుకొండ దర్గా వరకు 75 కిలోమీటర్లు పాదయాత్ర చేసి బాబు ఆరోగ్యంగా ఉండాలని బేషరతుగా ప్రభుత్వం వెంటనే విడుదలచేఆలని యాత్ర గురించి, అనంతపురం జిల్లాలో జరుగుతున్న కార్యక్రమాలు గురించి వివరిస్తున్న మాజీ కాపు కార్పోరేషన్ డైరెక్టర్ రాయల్ మురళీ మోహన్, అనంతపూర్ తెలుగుదేశంపార్టీ మాజీ నగర అధ్యక్షులు బోయ కృష్ణకుమార్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మణికంఠ బాబు, ఆర్యవైశ్య సంఘం నాయకులు చెక్కా నాగేంద్రబాబు బుధవారం కలిశారు. వీరితోపాటు రాష్ట్ర మాజీ మంత్రి , ఉపముఖ్యమంత్రి నిమ్మకాయల చినరాజప్ప, గంట శ్రీనివాసరావు, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి, వాసుని కలిసినట్లు టిడిపి నాయకులు రాయల్ మురలి తెలిపారు.

# నల్లబ్యాడ్జిలతో తెదేపా నాయకుల మౌన నిరసన



నోటికి నల్లరిబ్బన్‌లు కట్టుకొని నిరసన తెలుపుతున్న మాజీమంత్రి పల్లె, తెదేపా నాయకులు

**పుట్టపర్తిటౌన్, అక్టోబర్ 04, ప్రభాతవార్త**

చంద్రబాబు అక్రమ అరెస్ట్‌ను నిరశిస్తూ పుట్టపర్తిలోచేపట్టిన రిలే నిరాహార దీక్షలు 22వ రోజుకు చేరకున్నాయి. బుధవారం ఈ సందర్భంగా టిడిపి మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో నోటికి నల్లబ్యాడ్జిలు కట్టుకొని మౌనంగా నిరసన తెలిపారు. అనంతరం పల్లె మాట్లాడుతూ,చంద్రబాబును అరెస్ట్ చేసి నేటికి 25 రోజులు పూర్తీ అయినప్పటికీ ఇప్పటి వరకు ఎటువంటి ఆధారాలు కోర్టుకు ముందు న్యాయవాదాలు పొందుపరచలేదని ఇది కేవలం కక్షపూరిత చర్యేనని మండిపడ్డారు. అనంతరం పుట్టపర్తి నియోజకవర్గ పరిశీలకులు బచ్చల పుల్లయ్య మాట్లాడుతూ, చం ద్రబాబు పై తప్పుడు కేసులు పెట్టారని లాయర్లు బేయిల్ కోసం గట్టిగా తమ వాదనలు వినిపిస్తున్నారని, చంద్రబాబు నిప్పులాంటి మనిషి అని త్వరలోనే ఎలాంటి మచ్చలేకుండా మన ముందుకు వస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఈ రిలే నిరాహార దీక్షలకు పుట్టపర్తినియజోకవర్గ నలుమూలల నుండి నాయకులు, కార్యకర్తలు మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# మళ్లీ మనదే అధికారం

## - 20 ఏళ్లు వైఎస్ జగనన్న ముఖ్యమంత్రిగా ఉంటారు - కార్యకర్తల్లారా నిద్ర నుంచి మేల్కొనండి
## - గడపగడపకు తిరిగి జగనన్న చేసిన మేలును వివరించండి - చంద్రబాబుచేసిన దోపిడి గురించి తెలియజేయండి
## - ఎందుకు ఆంధ్రకు జగనే కావాలి కార్యక్రమంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి




మాట్లాడుతున్న తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి , కార్యక్రమానికి హాజరైన నాయకులు, కార్యకర్తలు, పార్టీ శ్రేణులు

**అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూరో**

పేదల పక్షాన నిలబడ్డారు. దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. కోట్ల రూపాయలు వారి బా ్యంకు ఖాతాల్లో జమా చేశారు. వారి అప్పులు తీర్చుతున్నారు. మరోవైపు వారికి ఆస్తులు కూడబెడుతున్నారు. పేద వర్గాల విద్యార్థులకు ఉన్నత విద్యను అందించేందుకు పూర్తిస్థాయి ఫీజు రీయెంబర్స్ మెంట్ చెల్లిస్తున్నారు. వసతిదీవెన అందిస్తున్నారు. అందుకోసమే మళ్లీ జగన్ కావాలని కోరుకుంటున్నారు అని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బుధవారం అనంతపురం రూరల్ మండలం బళ్లారి రోడ్డులోని ఎంవైఆర్ కళ్యాణమండపంలో ఎందుకు ఆంధ్రాకు జగనే కావాలి కార్యక్రమాన్ని చేపట్టారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, జడ్పి చైర్మన్ బోయ గిరిజమ్మ, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ స్వరాజ్యం తీసుకొచ్చి గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అధికారులే నేరుగా ఇంటింటికీ వెళ్తూ ప్రజల అవసరాలు తీర్చుతున్నారు. చంద్రబాబు తన హయాంలో ధనికుల పక్షాన నిలబడ్డారు. ప్రజాధనాన్ని వారి ఖాతాల్లో జమా చేసి అడ్డంగా దొరికి పోయారు. తన అనయాయుడు, బినామీల ఖాతాల్లో ప్రజాధనాన్ని జమా చేశారు. తప్పు చేసింది చంద్రబాబు నష్టపోయింది ప్రజలు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే అవకాశాన్ని చంద్రబాబుకు ఇచ్చినా విస్మరించి దోచుకున్నారు తప్ప ప్రజలను పట్టించుకోలేదు. కట్టుకథలు, కాకమ్మ కథలు చెప్పి అమరావతి పేరుతో లక్షల కోట్ల రూపాయలు దోచుకున్నారు. తన హెరిటేజ్ కంపెనీతో పాడి రైతుల క ష్టాన్ని దోచుకున్నారు. డ్వాక్రా మహిళలు, రైతుల రుణాలు మాఫీ చేస్తానంటూ నిలువునా మోసగించారు. యువతను నట్టేట ముంచారు.

**నిద్రలేవాలి కార్యకర్తల్లారా..! :**

నిద్రపోతున్న కార్యకర్తల్లారా మేల్కొవాల్సిన సమయం వచ్చింది. అన్ని కేడర్ల నాయకులు, గృహ సారధులు, కార్యకర్తలు గడపగడపకు వెళ్లాలి. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేయాలి. జగనన్నను మళ్లీ గెలిపించుకోవాలి, 2024 ఎన్నికలు సమీపిస్తున్నాయి. సైనికుల్లా పని చేయాలి, మరో 20 ఏళ్ల మనం అధికారంలో ఉండబోతున్నాం.

**చిన్నపిల్లల్లోనూ విషం నింపుతున్నారు..**

అధికారం కోసం తెలుగుదేశం పార్టీ నాయకులు చిన్న పిల్లల్లోనూ విషం నిపుతున్నారు. చిన్నపిల్లలకు పచ్చ చొక్కాలు వేయించి మైకులు చేతికి ఇచ్చి ప్రభుత్వంపైన, ముఖ ్యమంత్రి గురించి నోటికివచ్చినట్లు మాట్లాడిస్తున్నారు. చివరకు నీచాతినీచంగా మహిళ జడ్జిలను దూషిస్తూ బరి తెగిస్తున్నారు. కనీసం గౌరవం లేకుండా ఇంత దుర్మార్గంగా మాట్లాడటం న్యాయమా..? ప్రజలే వారికి బుద్ధి చెప్పాలి. ఈ కార్యక్రమంలో బి.సి.నాయకుడు ధనంజయ యాదవ్,

మిగతా 3లో..















02ATP27_02ATP27.qxd 04-10-2023 PM 10:36 Page 1



# సంక్షేమం...వైద్యం...జగనన్న ధ్యేయం




సమావేశ:లో మాట్లాడుతున్న మండల కన్వీనర్ ,మాట్లాడుతున్న మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్

డి.హిరేహాళ్ అక్టోబరు 4 ప్రభాతవార్త



రోగ నిర్ధారణకు పరీక్షలు చేస్తున్న వైద్యసిబ్బంది

సంక్షేమం, వైద్యం సకాలంలో అందించి అటు ఆర్థికంగా ఇటు ఆరోగ్యంగా ప్రజలను అభివృద్ధి పరచడమే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పమని ఇది దేశ చరిత్రలోనే సిరస్థాయిగా నిలిచిపోయే అంశమని వైకాపా మండల కన్వీనర్ వన్నూరు స్వామి, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ ఛైర్మెన్ బోజరాజునాయక్ పిలుపునిచ్చారు. బుధవారం డి.హిరేహాళ్‌లోని రెండవ సచివాలయం పరిధిలో సర్పంచి లక్ష్మి ఆధ్వర్యంలో ఎంపీడీఓ భాస్కర్ బాబు వైద్య బృందంతో కలసి జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యసిబిరం ఏర్పాటు చేయడం సరిగింది. ఈ నేపథ్యంలో సచివాలయం ఆవరణలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ దేశంలో ఇప్పటి వరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టని పథకాలు, ఆలోచనలతో పాలనను ముందుకు తీసుకెళ్తూ ప్రజల బాగోగులు, అభివృద్దే ముఖ్యమని మన సిఎం జగనన్న అందరి మన్ననలు అందుకొంటున్నారని వారు కొనియాడారు. అందులో బాగంగా మన సిఎం రాష్ట్ర ప్రజలకు చేయూతనిస్తూ అధికార యంత్రాంగాని ప్రజల ముంగిటకే పంపి ఆరోగ్యం అందిస్తున్నారని అదే బాటలో ప్రభుత్వాధికారులు నేడు డి.హిరేహాళ్ మండల కేంద్రంలో ఆరోగ్య సురక్ష ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలు ఈ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంతేకాకుండా మన సిఎం ప్రజల సంక్షేమం కోసం పాటపడుతూ విద్యకు పెద్దపీటవేసి నాడు-నేడు కార్యక్రమతో కార్పోరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నూతన సౌకర్యాలు కల్పిస్తు అన్ని సామాజిక వర్గాల వారి పిల్లలకు నాణ్యమైన విద్య అందిస్తు జగనన్న గోరుముద్ద లాంటి ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. ప్రజలు వీటన్నంటిని దృష్టిలో ఉంచుకుని ప్రజల సంక్షేమం కోసం పాటుపడుతున్న సిఎం జగన్‌మోహన్‌రెడ్డి, రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడి లను ఆశీర్వదించి మరోసారి బలపరచాలని వారు కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ హసీనాబాను, వైకాపా జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ళ తిమ్మారెడ్డి, మైనార్టీ నాయకుడు రహంతుల్లా, తహశిల్దారు ఈశ్వర్‌రెడ్డి, డిప్యూటి తహశిల్దారు బసవకుమార్, పాలనాధికారి బలరాంరావు, వైద్యులు శ్రావణ్‌కుమార్, జశ్వంత్, నజనీన్. లావాణ్య మాట్లాడుతూ ప్రజలు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరంను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ వైద్య శిబిరంలో ప్రత్యేక వైద్య నిపుణులు మోహన్‌సాయి, మహేష్, కంటి నిపుణులు బాల భాస్కర్, టెక్నీషయన్ ప్రతాప్ పాల్గొని పరీక్షలు చేశారు. పంచాయతీ కార్యదర్శి వెంకటరమణ, ఎంహెచ్ఈఓలు రాజశేఖర్, ఖాదీర్, సూపర్‌వైజర్ జి.శాంతకుమారి, వివిధర రకాల సేవల్లో ప్రజలకు సహయం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచిలు శ్రీనివాసులురెడ్డి, మల్లికార్జున, పరమేశ్వర్, ఎంపిటీసీ సుజి మహేష్, వైకాపా నాయకులు సింగాడి జగదీష్, విద్యాకమిటి ఛైర్మెన్ తొండ వెంటేశులు, యాదవ సంఘం అధ్యక్షులు సురేష్‌యాదవ్, సింగాడి మంజునాథ, ఎరిస్వామి, నల్లబండ్ల వంద్రప్ప, బోయ నాగయ్య, ఖాశీంపీర, బొమ్మన్న, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బేబి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఆరోగ్య కార్యకర్తలు, సచివాలయ సబ్బంది. అంగన్‌వాడి, ఆశ కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

## జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోండి

హిందూపురం టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపికావేణు అన్నారు. బుధవారం హిందూపురం మున్సిపాలిటీ పరిధిలోని సదాశివనగర్ లో పలు వార్డులకు సంబంధించి ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా దీపికావేణు మాట్లాడుతూ గర్భవతులు, బాలింతలకు ఉన్న ఆరోగ్య సమస్యలు అంటూ వ్యాధులు ఆరోగ్యశ్రీ కంటి వెలుగు పథకం తదితర వ్యాధులపై జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అవగాహన కల్పించడం జరుగుతుందని అంతేకాకుండా పిల్లల్లో అనారోగ్య సమస్యలు సాధారణ ఆరోగ్య సమస్యలు వున్న వారికి మందులు సలహాలు ఇచ్చి వ్యాధి నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట వేస్తూ ఇప్పటికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నో మార్పులు తీసుకరావడం జరిగిందన్నారు. ప్రజారోగ్యానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి ఆకాంక్ష మేరకు ప్రతి ఒక్కరు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంపై అవగాహన కల్పించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమోద్‌కుమార్, తహశీల్దార్ స్వర్ణలత, మున్సిపల్‌ఛైర్‌పర్సన్ ఇంద్రజ, సత్యసాయి జిల్లా జెసిఎస్ కన్వీనర్ మారుతిరెడ్డి, కౌన్సిలర్లు శివపార్వతి, నాగరాజు, వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజల ఆశీస్సులతో విడుదల కాబోతున్న చంద్రబాబు

- భూస్థాపితం కానున్న వైసిపి - పరిటాల శ్రీరామ్ స్పష్టీకరణ



మాట్లాడుతున్న పరిటాల శ్రీరామ్

ధర్మవరం టౌన్; అక్టోబర్ 4 ప్రభాతవార్త

ప్రజల ఆశీస్సులతో చంద్రబాబునాయుడు అతిత్వరలో కడిగిన ముత్యంలా బయటకు రాబోతున్నట్లు పరిటాల శ్రీరామ్ అన్నారు. బుధవారం ఆయన పట్టణంలోని దీక్షా శిబిరంవద్దకు వచ్చి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా 25 రోజులుగా పార్టీ కార్యకర్తలతో పాటు ప్రజలు నిరసన కార్యక్రమాలతో బాబుకు మద్దతు ఇచ్చి ఆదుకున్నారని ఆయన వారికి ధన్యవాదాలు తెలిపారు. 14 సంవత్సరాలుగా ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబుపై కక్ష కట్టి అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారని ఆయన వాపోయారు. రానున్న ఎన్నికల్లో చిత్తుగా ఓడిపోతామన్న భయంతో పార్టీ అదినేతను అరెస్టు చేశారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ దుచ్చర్యలను గమనించిన రాష్ట్ర ప్రజలు ఆందోళనలు, ర్యాలీలు, ఉద్యమాలు నిర్వహించి బాబుకు అండగా నిలబడ్డారని ఆయన తెలిపారు. రాష్ట్రానికి మంచి రాజధానిని నిర్మించేందుకు ప్రభుత్వానికి ఒక రూపాయి ఖర్చులేకుండా రైతుల నుండి 35 వేల ఎకరాల భూమిని సేకరించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని ఆయన తెలిపారు. అధునాతన రీతిలో రాజధాని నిర్మాణం చేపట్టగా అనంతరం అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం ఒక ఇటుకకూడా వేయలేదని ఆయన విమర్శించారు. ప్రతిష్టాత్మకంగా తీసుకుని చంద్రబాబునాయుడు 75 శాతం పోలవరం ప్రాజెక్టును నిర్మించారని, అనంతరం అధికారంలోకి వచ్చిన జగన్ వాటి నిర్మాణం ఆపేశారని ఆయన ఆరోపించారు. అధికారులతో పాటు పోలీసులు వైసిపి నాయకులు చెప్పినట్లు వింటూ తెలుగు దేశం పార్టీ నాయకుల పైనా, సామాన్య జనంపైనా అక్రమంగా కేసులు బనాయించి ఇబ్బంది సృష్టిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చేది టిడిపి-జనసేన పార్టీ ఉమ్మడి ప్రభుత్వమేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కొత్తప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ఏకపక్షంగా వ్యవహరించిన అధికారులపై కమీషన్ వేసి విచారణ జరుపుతామని, తప్పులు చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా దీక్షలో పాల్గొన్న బత్తలపల్లి మండల నాయకులను ఆయన అభినందించారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## చిరు అభిమాన సంఘం నాయకుడు మృతి




అమర్‌నాథ్ (ఫైల్‌ఫోటో), నివాళులు ఇర్పిస్తున్న వేణురెడ్డి

హిందూపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

చిరంజీవి అభిమాన సంఘం ముఖ్య నాయకుడు, వైసిపికి చెందిన అమర్‌నాథ్ (58) అనారోగ్యంతో బుధవారం తెల్లవారుజామున మృతి చెందారు. మంగళవారం రాత్రి మధుమేహవ్యాధి తీవ్రస్థాయికి చేరడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. మెరుగైన వైద్యం కోసం అనంతపురంకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందారు. కాగా పట్టణంలోని శ్రీకంఠపురం ప్రాంతానికి చెందిన అమర్‌నాథ్ దశాబ్దాలుగా చిరు ఫ్యాన్స్‌లో చురుగ్గా వుంటూ అభిమాన సంఘం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకునేవారు. అదేవిధంగా వైసిపి స్థానిక నాయకునిగా పనిచేశారు. మృతి సమాచారం తెలుసుకున్న హిందూపురం వైసిపి ఇన్‌చార్జ్ దీపిక భర్త, వైసిపి ముఖ్యనేత గుడ్డంపల్లి వేణురెడ్డి తదితరులు అమర్‌నాథ్ మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి పార్టీ అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. హైదరాబాద్‌లో వున్న ఎంఎల్‌సి మహమ్మద్‌ఇక్బాల్ విషయం తెలుసుకుని వాట్సాఫ్ వాయిస్ మెసేజ్ ద్వారా అమర్‌నాథ్ కుటుంబానికి సంతాపం తెలిపారు. పార్టీకి ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా ఇక్బాల్ గుర్తు చేసుకున్నారు.

## చంద్రబాబును విడుదల చేసేంతవరకు నిరసనలు

-లేపాక్షిలో టిడిపి శ్రేణుల నిరసన ర్యాలీ



పోలీసుస్టేషన్ ముందు నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

లేపాక్షి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

చంద్రబాబునాయుడును విడుదల చేసేంత వరకు నిరసన కార్య క్రమాలు నిర్వహించడం జరుగుతుందని టిడిపి నాయకులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్త నిరసన కార్యక్రమాల్లో భాగంగా మండల కేంద్రమైన లేపాక్షిలో తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ జయప్ప ఆధ్వర్యంలో టిడిపి నాయకులు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కన్వీనర్ జయప్ప మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగానికి బదులు వైఎస్ రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తోందన్నారు. శాంతియుతంగా నిర్వహిస్తున్న ర్యాలీలు, నిరసన కార్యక్రమాలను కూడా పోలీసులు అడ్డుకుంటున్నారన్నారు. అక్రమ అరెస్టులతో టిడిపి ఉద్యమాలను ఆపలేరని వారు హెచ్చరించారు. అనంతరం లేపాక్షి పోలీసుస్టేషన్ వరకు ర్యాలీగా వెళ్లి పోలీసుస్టేషన్‌లో వైకాపా నాయకులపై ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రామాంజనమ్మ, ఆనంద్‌కుమార్, చంద్రశేఖర్‌గౌడ్, చాకలి రవి, సిటి ఆంజనేయులు, పి.సడ్లపల్లి అశ్వర్థ, వీరేశఖర్, శ్రీరామిరెడ్డి, నరసింహమూర్తి, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## న్యాయవాదులకు భద్రత కరువైంది

-ఆంధ్రలాయర్స్ అసోసియేషన్ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ తలారి రాజేశ్వరి



ఆంధ్రలాయర్స్ అసోసియేషన్ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ తలారి రాజేశ్వరి

చిలమత్తూరు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

న్యాయవాదులకు భద్రత కరువైందని ఆంధ్రలాయర్స్ అసోసియేషన్ రాయలసీమ జోన్ ప్రెసిడెంట్ తలారి రాజేశ్వరి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పెనుకొండ బార్‌కు చెందిన కరావులపల్లి తాండా వద్ద న్యాయవాది తిప్పేనాయక్‌పై గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేయాలనే కుట్రతో దాడి చేయడం అమానుషచర్యని తీవ్రంగా ఖండించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల న్యాయవాదులకు రక్షణ కల్పించడంపై శ్రద్ధ చూపడంలేదని, న్యాయవాదులను కూడా ఓటర్లను మోసగించినట్లే ప్రభుత్వాలు మోసగిస్తున్నాయన్నారు. ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై జరిగే దాడులు, హత్యలపై ప్రభుత్వాలు చిత్తశుద్ధి కనపరచకపోవడం విచారకరమని, అనేక ప్రజా ఉద్యమాల్లో చారిత్రక అంశాల్లో న్యాయవాదుల పాత్ర మెండుగా వుంటుందని, న్యాయవాదులపై జరిగే అమానుష ఘటనల పట్ల మాత్రం న్యాయవాదులకు సాహేతుకమైన ప్రోత్సాహం, సహాయ సహకారాలు లభించడం లేదని, నడి రోడ్డు మీద విచక్షణా రహితంగా న్యాయవాదులైన వామనరావు దంపతులను మారణాయుధాలతో పొడుస్తుంటే కాపాడగల అవకాశాలు వుండి ఎవ్వరూ కాపాడే ప్రయత్నం చేయలేకపోయిన ఘటనను ఈ సందర్భంగా గుర్తు చేశారు. న్యాయవాదులపై జరుగుతున్న దాడులు, హత్యల పట్ల న్యాయవాద సంఘాలు సైతం రక్షణగా నిలవటంలో విఫలం అవుతున్నాయని, న్యాయవాదులకు అండగా నిలవటంపై ఇకనైనా న్యాయవాద సంఘాలు దృష్టి సారించి న్యాయవాదులకు ఆత్మస్థైర్యంతో కూడిన భరోసా కల్పించాలని కోరారు. గత ఎన్నాళ్లుగానో న్యాయవాదులకు ప్రత్యేక భద్రత చట్టం అమలు చేయాలని, న్యాయవాదుల ప్రధాన సమస్యలు పరిష్కరించాలని ఆంధ్ర లాయర్స్ అసోసియేషన్ (అలా) అవిశ్రాంతంగా కృషి చేస్తుందని, ప్రభుత్వాలు అలా విజ్ఞాపనలపై ప్రత్యేక కమిటీని నియమించి న్యాయవాదులకు తగు భద్రత కల్పించాలని కోరారు. చిప్పేనాయక్‌పై జరిగిన దాడి పట్ల ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావించి నిందితులు ఎంతటి వారైనా కాలయాపన లేని విధంగా చట్టపరమైన చర్యలు చేపట్టాలని తలారి రాజేశ్వరి కోరారు.

## పార్టీ పటిష్టతకు కలిసి పనిచేద్దాం

-వైసిపి మండల అధ్యక్షులు రాము



చర్చిస్తున్న వైసిపి నాయకులు

హిందూపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని గొళా ్లపురం గ్రామంలో వైసిపి నాయకులు తిప్పేరుద్రయ్యతో ఆ పార్టీ మండల అధ్యక్షులు సంతేబిదనూరు రాము తదితరులు బుధవారం సాయంత్రం సమావేశమయ్యారు. పార్టీ మండల అధ్యక్ష పదవి ఆశించిన తిప్పేరుద్రయ్య ప్రయత్నాలు నెరవేరలేదు. ఈ క్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ సూచనల మేరకు రాము వెళ్లి సమావేశమయ్యారు. త్వరలో తిప్పేరుద్రయ్యకు సముచిత స్థానం లభించనుందని పార్టీ పటిష్టత కోసం కలిసి పని చేద్దామని కోరారు. సానుకూలంగా స్పందించిన ఆయన దీపికావేణును ఎమ్మెల్యేగా, మరోసారి సిఎంగా జగనన్నను చేయడమే లక్ష్యంగా కృషి చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచు దేవరాజు, రంగనాథ్, చంద్ర, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## 13మంది జూదరులు అరెస్ట్...

రూ.71,230ల నగదుతో పాటు 11బైకులు సీజ్....



జూదమాడుతున్న 13మందిని అరెస్ట్ చేస్తూ వారి వాహనాల సీజ్ చేసిన రూరల్ పోలీసుల వైనం దృశ్యం

గుంతకల్లు, అక్టోబర్ 04 ప్రభాతవార్త

మండలం చింతలాంపల్లి గ్రామ పరిధిలోని పొలంలో బుధవారం 13మంది జూదరులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి రూ.71,230ల నగదుతో పాటు వారి 11 ద్విచక్రవాహనాలను సీజ్ చేసినట్లు రూరల్ సిఐ మహేశ్వరరెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు... జిల్లా ఎస్పి కెకెఎన్ అన్బురాజన్ ఉత్తర్వులతో గుంతకల్లు ఎస్‌డిపిఓ యు.నరసింగప్ప ఆదేశాల మేరకు తమకు రాబడిన సమాచారంతో ఎస్సై సురేష్ పర్యవేక్షణలో రూరల్ పోలీస్ సిబ్బంది పథకం ప్రకారం దాడి చేయడం జరిగిందన్నారు. సదరు దాడిలో 13మంది నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుండి నగదుతో పాటు వాహనాలను సీజ్ చేయడం జరిగిందన్నారు. జూదం,మట్కా వంటి అసాంఘిక చర్యలకు పాల్పడితే తమ పోలీస్ యంత్రాంగం ఉక్కుపాదం మోపుతుందని, ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్న సత్యాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. ఎక్కడైన మట్కా,జూదం ఆడుతున్నట్లుగా తారసపడితే ఎవరైనా తమ పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు.

## బాలయ్య అభిమానులను పోలీసుస్టేషన్‌కు తరలింపు



పోలీసుస్టేషన్‌లో వున్న బాలయ్య అభిమానులు

లేపాక్షి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నందమూరి బాలకృష్ణ అభిమాన సంఘం పిలుపు మేరకు రాజమండ్రిలో భారీ నిరసన ర్యాలీ గురువారం నిర్వహించేందుకు సన్నాహాలు జరిగాయి. లేపాక్షి నుండి అభిమాన సంఘం మండల అధ్యక్షులు ఎన్‌బికె మూర్తి, తదితరులు రాజమండ్రికి వెళ్లేందుకు సిద్ధమయ్యారు. హిందూపురం డిఎస్‌పి కంజక్షన్ ఆదేశాల మేరకు లేపాక్షి ఎఎస్ఐ సర్ఫుద్దిన్, కానిస్టేబుల్ చెన్నకేశవులు ఎన్‌బికె అభిమాన సంఘం నాయకులు ఎన్‌బికె మూర్తి, శేఖర్, శ్రావణ్, సురేష్, రాజు, సతీష్, అనిల్, తదితరులను పోలీసుస్టేషన్‌కు తరలించారు. సాయంత్రం సొంత పూచికత్తుపై వారిని విడుదల చేశారు. టిడిపి తలపెట్టిన నిరసన కార్య క్రమాలకు వెళ్లవద్దని వారికి సూచించారు.

## బాబు అక్రమ అరెస్ట్‌కు మేము సైతం తోడుగా బలిజ (కాపు) శ్రేణులు

- వర్షంలో తడుస్తూనే 22వ రోజు కొనసాగిన రిలేనిరాహారదీక్షలు



దీక్షాపరులకు సంఘీభావం ప్రకటిస్తున్న ఆర్.జితేంద్రగౌడ్, నియోజకవర్గం అబ్జర్వర్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు.

గుంతకల్లు, అక్టోబర్ 04 ప్రభాతవార్త

టిడిపి రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు బుధవారం గుంతకల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో తమ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్ట్‌కు నిరసనగా ఓ నియంతపై పోరాటంలో మేము సైతం అన్న నినాదంతో మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్ పర్యవేక్షణలో శాంతియుతంగా చేపట్టిన రిలే నిరాహారదీక్షలు 22వ రోజుకు చేరుకుంది. సదరు రిలే నిరాహారదీక్షలలో బలిజ (కాపు) సంఘం శ్రేణులైన తెదేపా అభిమానులు ఆకుల శ్రీనివాసులు,రాయల్ వెంకటేష్,రాయల్ మధు, రాయల్‌ప్రతాప్, ఆకులమల్లేష్,నాగసముద్రం ఆది,మునిస్వామి,మస్తాన్‌రెడ్డి,శివమూర్తి, ప్రభాకర్,రవికుమార్,నాగేంద్రప్ప,సంజప్ప,సుధాకర్,సుబ్బయ్య,శ్రీనివాసులు, మస్తానయ్య, రాము,చంద్రప్ప,నారాయణస్వామి, జగన్,బండారుగణేష్, లక్ష్మన్న,బండారుగోపి,రాయల్ అనిల్,శంకరప్పరాయల్, నాగేంద్ర, రామయ్య, రామసుబ్బయ్య,లక్ష్మీనారాయణ,నాగయ్య, అనిల్,యోగ, వెంకటేష్, నాగేంద్ర,మల్లికార్జున,గోపాల్ తదితరులు పాల్గొన్నారు. దీక్షాపరులకు మాజీ ఎమ్మెల్యే ఆర్.జితేంద్రగౌడ్,నియోజకవర్గం అబ్జర్వర్ గోవర్ధన్‌రెడ్డి,ఆర్.శ్రీనాథ్‌గౌడ్, వెంకటశివుడుయాదవ్, బండారు ఆనంద్, కెసిహరి,ఆర్.పవన్‌కుమార్‌గౌడ్, ఆర్.అనిల్‌కుమార్‌గౌడ్ తదితరులు సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత నాలుగున్నర యేళ్లుగా ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కక్ష్యతో కూడిన రాజ్యాధికారి ఓ నియంత పాలనగా దొంగ దొరగా జీవనం సాగిస్తుండటం, సిబిఐ అధికార యంత్రాంగంచే దొర దొంగగా ముద్రించేయత్నంలో జైలు జీవితను కల్పించిన తీరు ఆంధ్రప్రదేశ్ ప్రజల దౌర్భాగ్యంకు తార్కాణంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు ఎన్నికల సమరంలో ప్రజలు ప్రస్తుత వైకాపాను రాష్ట్రంలో మట్టికరిపించి సైకో జగన్‌ను తరిమి కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా మధ్యాహ్నం ఉన్నఫళంగా కురిసిన వర్షంను లెక్కచేయకుండా దీక్షాపరులు శిబిరంలో దీక్షను కొనసాగిస్తూ " నియంత జగన్‌రెడ్డి చేసిన పాపంతో కూడిన అక్రమాలపై నిర్ధారణ కావడం ఖాయమని, జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలంటూ అసలు నీ నేరమయచరిత్ర నీ మాయమాటలు నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరంటూ " సైకో పోవాలి " - " సైకిల్ రావాలి " అంటూ నినదిస్తూ సందడి చేశారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేయండి

-పోలీసులకు టిడిపి వినతిపత్రాలు



సిఐకి వినతిపత్రం అందచేస్తున్న దృశ్యం

హిందూపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్‌లో అంబేద్కర్ రాజ్యాంగాన్ని అమలు చేసి శాంతిభద్రతలను కాపాడాలని తెలుగుదేశంపార్టీ నాయకులు వినూత్నంగా స్థానిక 3వ పోలీసు స్టేషన్‌లో వినతిపత్రాలు అందచేశారు. మండల నాయకులు అశ్వత్థరెడ్డి, రాష్ట్రకార్యదర్శిఆనంద్, మాజీకన్వీనర్‌రాము, నారాయణరెడ్డి, సంతేబిదనూరుశ్రీరాములు, తదితరులు అప్‌గ్రేడ్‌సిఐ శ్రీనివాసులుకువినతిపత్రం ఇచ్చారు. అదేవిధంగా ఒన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో పట్టణ నాయకులు డిఇ రమేష్, తదితరులు టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కూడా వినతిపత్రం అందచేశారు.

## పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఓ వివాహిత ఆత్మహత్యాయత్నం



ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన యువతి మధుమతి

గుంతకల్లు, అక్టోబర్ 04 ప్రభాతవార్త

పట్టణంలోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఓ 23యేళ్ల వివాహిత క్రిమిసంహారక మందును సేవించి ఆత్మహత్యాయత్నంకు పాల్పడిన సంఘటన బుధవారం చోటుచేసుకుంది. సదరు సంఘటనకు సంబంధించి భాధితురాలి నానమ్మ శారదమ్మ తెలిపిన వివరాల మేరకు తన తనయుడు గత 10యేళ్ల క్రితం మృతి చెందాడని, అతని కుమార్తె (తన మనుమరాలు) మధుమతిని గుత్తి పట్టణంకు చెందిన ఎరుకుల రాజు (కారు డ్రైవర్)కు గత 5యేళ్ల క్రితం వివాహం జరిపించామని, వారికి ఒక కుమార్తె,ఒక కుమారుడు సంతానమన్నారు. గత వారం రోజుల క్రితం నుండి భార్యభర్తల మధ్య మనస్పర్థలు కారణంగా వాదోపవాదాలతో వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసుకున్నారని, ఈక్రమంలో పోలీసులు ఇరువురికి కౌన్సిలింగ్ ఇచ్చారన్నారు. కాగా మధ్యాహ్నం ఇరువురు గొడవపడి పోలీస్‌స్టేషన్‌కు చేరుకున్నారని, అక్కడనే తన మనుమరాలు గుర్తు తెలియని ఓ చిన్నపాటి సీసాలో గల క్రిమిసంహారక మందును సేవించి కిందపడిపోగా ఆమె భర్త తక్షణం గుంతకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారన్నారు. ఆసుపత్రిలో ఆమెకు ప్రథమ వైద్య చికిత్సలు నిర్వహించి తదుపరి మెరుగైన వైద్యసేవల నిమిత్తం అనంతపురము జిల్లా వైద్య కేంద్రంకు 108 వాహనం ద్వారా తరలించారు.

## నేడు నూతన కన్వీనర్ పుట్ట కామప్పకు ఘనసన్మానం



వైసీపీ పట్టణ కన్వీనర్ పుట్టకామప్ప

మడకశిర టౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మడకశిర పట్టణ కన్వీనర్‌గా వైకాపా పార్టీ తరపున తొలిసారి బాద్యతలు చేపట్టనున్న పదవి విరమణ పొందిన కోర్టు ఉద్యోగి పుట్టకామప్పకు ఆ పార్టీ శ్రేణులు గురువారం ఘనంగా సన్మాన సభను ఏర్పాటు చేసేందుకు సన్నద్దమయ్యారు. వైకాపా పార్టీ అధికారంలోకి రాగానే పార్టీని మరింత బలోపేతం చేయడానికి నియోజకవర్గంలోని ఐదు మండలాల పరిధిలో పట్టణ, గ్రామీణ కన్వీనర్లను నియమించిన విషయం విధితమే. అయితే గత కన్వీనర్ల కాల పరిమితి అయిపోవడతంఠ మూడు రోజుల క్రితం పార్టీ అధిష్టానం కొత్తగా కన్వీనర్లను నియమిస్తూ అధికారికంగా ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే మడసర పట్టణ కన్వీనర్‌గా తొలిసారి పుట్టకామప్పకు అవకాశం దక్కింది. అరుదుగా అనుకోకుండా అవకాశం దక ్కడంతో పుట్టకామప్ప కుటుంబ సభ్యుల్లో ఆనందోత్సాహాలు పెల్లుబుకుతున్నాయి.

## బాబును రక్షించుకుందాం..

తాడిమర్రి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

తెలుగుదేశం కార్యకర్తలు, ఆయన అభిమానులు, ప్రజలు అంతా కలిసి మూకుమ్మడిగా ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేసినప్పుడే చంద్రబాబు కేసుల ఉపశమనం వల్ల బయటికి వస్తారని బిసి సెల్ నాయకులు ఆత్మకూరు ముసుగు శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని ఆత్మకూరు గ్రామంలో జరిగిన నిరసన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చంద్రబాబును కాపాడుకోవడానికి పలు రకాల వినూత్ననిరసలు చేస్తున్నామని, ఇప్పటికైనా ఆయన నిజాయితీని చూసి కోర్టులు బెయల్ మంజూరు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వాట్సాప్ నెంబర్‌కు ఫోన్ చేసి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న నిడిగల్లు సర్పంచునాగభూషణ మాట్లాడుతూ. .కోట్లాది రూపాయల పంచాయితీ డబ్బులు మళ్లించిన జగన్ ప్రభుత్వం చంద్రబాబును విమర్శించడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొనగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు.



ఆత్మకూరులో బాబును కాపాడుకుందాం కార్యక్రమం

## నేడు కనగానపల్లికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి రాక

కనగానపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నేడు (గురువారం) ఉదయం 11 గంటలకు ఎంపిడిఓ కార్యాలయంలో ఎందుకు ఆంధ్రాకి జగనే కావాలి అని కార్యక్రమానికి రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ముఖ్య అతిథిగా రానున్నారని వైకాపా మండల కన్వీనర్ మామిళ్లపల్లి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశ్శానికి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ పాఠశాల, జూనియర్ కళాశాలల నూతన కమిటీల ఏర్పాటు

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఎస్ఎఫ్ఐ ఉరవకొండ ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బాలికల, బాలుర జూనియర్ కళాశాలల కమిటీలను ఏర్పాటు చేసింది. బుధవారం ఫెడరేషన్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్ధార్థ, తరిమెల గిరి, అనంతపురం నగర కార్యదర్శి శివ ఆధ్వర్యంలో కమిటీలను ఏర్పాటు చేశారు. పాఠశాల కమిటీ కార్యదర్శిగా హిరణ్య, అధ్యక్షులుగా ఇర్షాద్, బాలికల కన్వీనర్‌గా కీర్తన, కో కన్వీనర్‌గా దీపికలను ఎన్నుకున్నారు. బాలికల జూనియర్ కళాశాల అధ్యక్షులుగా జోత్స్న, కార్యదర్శిగా అర్పిత, కమిటీ సభ్యులుగా అరుణ, మానస, శృతి, బాలుర కళాశాల అధ్యక్షులుగా హిరాన్, కార్యదర్శిగా పవన్, కమిటీ సభ్యులుగా రాజు, వంశీ, మధు, శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ విద్య పరిరక్షణకు, విద్యార్థి సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలు తెరిచి 4 నెలలు కావస్తున్నా ఇప్పటివరకు పాఠ్యపుస్తకాలు సరఫరా చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు నవీన్, ప్రణయ్, చరణ్, విజయ్, బ్రహ్మతేజ, విక్రమ్, పవన్, ఇర్షాద్, వినయ్, విరుపాక్షి, కీర్తన, దీపిక, లక్ష్మి, వత్సల తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో రోడ్లు డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నగరంలో రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్తయ ఇస్తున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 5వ డివిజన్ పరిధిలో 15వ ఆర్థిక నిధులు రూ.38 లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న డ్రైనేజీ ప్రొటక్షన్ వాల్ నిర్మాణానికి బుధవారం మేయర్ మహ్మద్ వసీం డిప్యూటీ మేయర్ కొగటం విజయభాస్కర్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మహ్మద్ వసీం మాట్లాడుతూ.. నగరంలో డ్రైనేజీలు కల్వర్టులను అవసరమైన ప్రాంతాలలో నూతనంగా ఏర్పాటు చేస్తూ పారిశుద్ధ్యం మెరుగునకు చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలోని అన్ని డివిజన్‌లలో 15వ ఆర్థిక సంఘం నిధులతోపాటు, గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ప్రతి సచివాలయంకు విడుదలైన రూ.20 లక్షల నిధులను వెచ్చించి అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా చేపట్టడం జరుగుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి కృషితో తమ పాలక వర్గం హయాంలో గతంలో ఎన్నడూ లేని రీతిలో నగర అభివృద్ధి జరుగుతోంద న్నారు. ఈ కార్యక్రమంలో కారో ప్రేటర్లు జయలలిత, సు జాత, సైఫుల్లా బేగ్, అనిల్‌కు మార్‌రెడ్డి, సాకే చంద్రకళ, వైసీపీ నాయకులు పవన్, యోగి రాయల్, వక్ఫ్ బోర్డు చైర్మన్ రిజ్వాన్, ఎస్ఈ నాగమోహన్, ఈఈ సూర్యనా రాయణ, డిఈ శేఖర్, ఎఈ శంకర్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.



డ్రైనేజీ ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న మేయర్

# పనిభారాన్ని తగ్గిస్తూ పెన్షన్ ప్రయోజనాలను మంజూరు చేయాలి

## - గ్రామీణ తపాలా ఉద్యోగుల సమ్మె

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

గ్రామీణ తపాలా ఉద్యోగులకు పని భారాన్ని తగ్గించి పెన్షన్ ప్రయోజనాలను మంజూరు చేస్తూ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలని ఎన్‌యు జిడిఎస్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్రబాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిడిఎస్ న్యాయపరమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ దేశవ్యాప్తి సమ్మెలో బాగంగా బుధవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు నిరసన చేపట్టారు. 10వ తరగతిలో తక్కువ మార్కులను వచ్చిన వారికి గ్రామీణ తపాలా ఉద్యోగులుగా కేంద్ర తపా లాశాఖ అవకాశం కల్పించి రూ.12 వేల వేతనాన్ని మాత్రమే అందిస్తుండటం ద్వార చాలీచాలని వేతనాలతో ఎలాగోల జీవితాలను నెట్టుకొస్తున్నారని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం అని తపాలాశాఖలో చేరిన ఉద్యోగుల భవిష్యత్తు అందకారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. జిడిఎస్ ఉద్యోగుల వేతనాల పెంపులో ఎలాంటి మార్పులు లేకపోవటం కారణంగా ధుర్బరమైన జీవితాలను గడపాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోయారు. తపాలాశాఖ పేరు గొప్ప ఊరు దిబ్బలా మారిందని ఫలితంగా జిడి ఎస్ ఉద్యోగుల పరిస్థితి అత్యంత దయనీయంగా తయా రైంద న్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే జిడిఎస్ ఉద్యోగుల న్యా యపం మైన డిమాండ్లను పరి ష్కరిస్తూ వారి సంక్షేమానికి పాటు పడా లని లేనిపక్షంలో డిసెం బర్‌లో నిర వదక సమ్మెకు దిగు తామని ఆయన హెచ్చరించా రు. నిరసన కార్యక్రమంలో ఎన్‌యుజిడిఎస్ డివిజన్ నాయకులు రామాంజనేయులు, కుళ్ళాయప్ప, అరుణ్, వెంకట్రామిరెడ్డి, సురేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

# ప్రజల ముంగిటకే వైద్యం తెచ్చిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుంది

## - నగర మేయర్ మహ్మద్ వసీం

అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ విధానంతో వైద్య సేవలను ప్రజల ముంగిటకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే దక్కుతోందని నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 1వ డివిజన్ పరిధిలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహిత్య, కొగటం విజయభాస్కర్‌రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా డివిజన్ పరిధిలో జరుగుతున్న ఇంటింటికీ వెళ్లి ప్రజా ఆరోగ్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన పలు ప్రశ్నావళిలను ప్రజల నుంచి అడిగి తెలుసు కు న్నారు. ఈ సందర్భంగామేయర్ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష ఒక గొప్ప కార్యక్రమమని ప్రతి ఒక్కరి ఆరోగ్యం గురించి వాకబు చేసి, ముంద స్తుగానే వారి ఆరోగ్య సమస్యలను పరిష్కరించడానికి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్ర మానికి శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరే టర్లు లాలూ, అనిల్‌కుమార్‌రెడ్డి, సైఫు ల్లా బేగ్, ఎంహెచ్ఓ గంగా ధర్‌రెడ్డి, డాక్టర్ రోహిత్, సచివాలయ ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.



ఆరోగ్య సురక్ష సర్వే కార్యక్రమంలో నగర మేయర్ మహ్మద్ వసీం తదితరులు

# చంద్రబాబుకు సంఘీభావ దీక్షలో దేగల

శింగనమల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అరెస్టుకు నిరసనగా నియోజకవర్గ పరిధిలోని నార్పల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న సంఘీభావ దీక్ష శిభిరంలో బుధవారం టీడీపీ నియోజకవర్గ ద్విసభ్య కమిటీ సభ్యులు ఆలం నరసనాయుడు, నియోజకవర్గ పరిశీలకులు ముక్తియార్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అనంతపురం టీడీపీ పార్లమెంట్ అధికారప్రతినిధి దేగల కృష్ణమూర్తి, పర్వతనేని శ్రీధర్‌బాబు, మాజీ జడ్పిటిసి ఆలం వెంకటనరసనాయుడు, కార్యనిర్వాహక కార్యదర్శి సుధర్శన్‌నాయుడులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నారా చంద్రబాబునాయుడుని అరెస్టు చేసి 25 రోజులు కావస్తోందని ఎటు వంటి ఆధారాలు లేని కేసులో 40 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన వ్యక్తిని కక్షపూరితంగా రిమాండ్‌కు తరలించారని వారు పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై తమకు నమ్మకం ఉం దని, కచ్చితంగా న్యాయం గెలు స్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఎర్నాగప్ప, అశోక్, చంద్రశేఖర్ నాయు డు, డి.రామాంజినేయులు, సదా శివరెడ్డి, నరేంద్రకుమార్ యాద వ్, చెంద్రాయుడు, కోయ గూర పెద్దన్న, దాల్ వీర నారాయణ, నారా య ణస్వామి, రాజు, రెడ్డిపల్లి నా యుడు తదితరులు హాజరయ్యారు.



మాట్లాడుతున్న దేగల కృష్ణమూర్తి

# పేదవారికి నాణ్యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యం

## - ఎంపిటిసి సభ్యురాలు పట్రా నగరత్నమ్మ

గార్లదిన్నె, అక్టోబర్ 4 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో రెండో సచివాల య పరిధిలో జగనన్న విలేజ్ క్లీనిక్‌లో ఏర్పాటు చేసినటు వంటి జగనన్న సురక్ష కార్యక్రమానికి మండల స్పెషల్ ఆఫీసర్ శాంతి తహశీల్దార్ ఉషారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యు రాలు పట్రా నాగరత్నమ్మ మాట్లాడు తూ.. ప్రతి పేదవాడికి నాణ్ యమైన వైద్యం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలియజేస్తూ రోగులను గుర్తించి వారికి సంబం ధించినటువంటి వైద్యులచే నాణ్యమైన వైద్యాన్ని అందిస్తూ ప్రతి ఒక్కరికీ సమీపంలోని జగనన్న క్లీనిక్ సెంటర్లలో మండల, స్పెషల్ వైద్యాధికారులచే రోగులకు వారికి సంబంధించినటువంటి మందులను అందేయడం జరుగుతుందని వారు తెలియజేస్తూ ఏ ప్రభుత్వం చేయునటువటి జగనన్న సురక్ష కార్యక్ర మంలో ప్రతి ఒక్కరికీ ఇళ్ల వద్దనే రోగులను గుర్తించి వారికి సంబంధించినటువంటి ప్రభుత్వ వైద్యశాల అనంత పురంకు వారికి రెఫర్ చేయడం జరు గు తుందని వారు తెలియ జేశా రు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల బృందావన రామాంజినేయులు, ఎగుపల్లి శ్రీనివాసులు, చీమల కేశవయ్య విఆర్ఓ నాగ ప్ప ఐసిడి ఎస్ సూపర్‌వైజర్ జ్యోతి అంగన్‌వాడీ సిబ్బంది సచివాలయ సిబ్బ ంది వైద్య సిబ్బంది పోలీస్ మహిళా సంరక్షణ కార్యదర్శి రజియా బేగం గ్రామీణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





వైద్య సేవలు అందిస్తున్న దృశ్యాలు

# బాబుతో నేను అనే కార్యక్రమం చేపట్టిన టిడిపి నాయకులు

గార్లదిన్నె, అక్టోబర్ 4 ప్రభాతవార్త

శింగనమల నియోజకవర్గం ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరెడ్డి, ఆలం నరసనాయుడు ఆదేశాల మేరకు మండలపరిధిలోని మర్తాడు గ్రామంలో గార్లదిన్నె మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి బాబుతో నేను అనే కార్యక్రమం ఈ ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న అక్రమ అరెస్టులు, ప్రభుత్వ వైఫల్యాలపై ఇంటింటికీ ప్రచారం చేయడం జరిగిందని, అన్ని ఆవుల కృష్ణయ్య, మండల కన్వీనర్ పాండు తెలిపారు. ఈ కార్యక్ర మాల్లో మాజీ మండల కన్వీనర్ గోరకటి వెంకటేష్, కోటంక జయరాముడు, క్లస్టర్ వన్ ఇన్‌చార్జ్ ఆవుల శ్రీనివాసులు, మండల తెలుగు యువత అధ్యక్షులు శ్రీనాథ్‌నాయుడు, టిఎన్‌టియుసి జిల్లా అధికార ప్రతినిధి బాబయ్య, తెలుగు యువత జిల్లా అధికార ప్రతినిధి దాబా జగదీష్, మండల అధ్యక్షులు మదమంచి శ్రీధర్, గ్రామ కమిటీ అధ్యక్షులు ఆవుల సురేష్, నల్లని శ్రీనివాసులు, నల్లని తాతయ్య, గ్యాస్ ఎల్లప్ప, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





పాంప్లెట్లను పంపిణీ చేస్తున్న దృశ్యాలు

# అక్టోబర్ 6న మెగా ఉద్యోగ మేళా

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

స్థానిక ఎస్ఎస్‌బిఎన్ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 6వ తేదిన మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డా.సి.ప్రభాకర రాజ తెలిపారు. 10వ తరగతి, ఇంటర్, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు ఉద్యోగ మేళాలో పాల్గొనవచ్చన్నారు. ఈ మేళాలో సుమారు 14కు పైగా సంస్థలు పాల్గొంటున్నట్లు, అర్హులైన అభ్యర్థులు ఈ సదావకాశాన్ని సద్వినియోగ పరుచుకోగలరని ఆయన తెలిపారు.

# చిరకాల మిత్రుడు కె.భాస్కర్ మృతి భాధకారం

## పూలకుంట గ్రామ సర్పంచ్ కాటప్పగారి కృష్ణారెడ్డి

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీ ఏ.యమ్. డి ఫంక్షన్ హాల్ సమీపంలో నివసించే చిరకాల మిత్రుడు న్యూ ఇండియా అసూరెన్స్ కంపెనీ రిటైర్డ్ అసి స్టెంట్ మేనేజర్,లాయర్ అయిన కె.భాస్కర్ మృతి భాధ కారమని పూలకుంట గ్రామ సర్పంచ్ కాటప్పగారి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ కె.భాస్కర్ మంగళవారం రాత్రి గుండె పోటుతో మృతిచెందిన విషయం తెలియడంతో మా కుటు ంబం మృతిని ఇంటికీ పోయి మృతిదేహనికి పూల మాల వేసి నివాళ్ళుర్పించి మృతిని కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగిందన్నారు.



కె.భాస్కర్ (ఫైల్ పోటో)

# మహనీయుల ఆశయాలను కొనసాగిస్తాం

అనంతపురం రూరల్, అక్టోబర్ 04 ప్రభాతవార్త:

ముఖ్యంత్రి జగన్‌మోహ్మన్‌రెడ్డి రాష్ట్రంలో గ్రామ సచివాలయ వ్యవస్థను తీసుకవచ్చి గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తాడం జరుగుతుందని సోమలదొడ్డి గ్రామ సర్పంచ్ వై.లింగేశ్వరి,పంచాయితీ కార్యదర్శి మహేశ్వరరెడ్డి తెలిపారు. అనంత రూరల్ మండలం సోమలదొడ్డి గ్రామసచివాలయంలో మహాత్మా గాంధీ 154వ జయంతి వేడుకలు సందర్భంగా గ్రామ పంచాయితీ కార్య దర్శి మహేశ్వరరెడ్డి సర్పంచ్ లింగేశ్వరి అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించి మహత్మ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముందుగా గాంధీజీ చిత్రపటానికి పూల మాలవేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ గాంధీజీ ఆశయాలను కొనసాగించడం సిఎం జగన్‌తోనే సాధ్యమవుతుందన్నారు.స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీజీ బ్రిటీష్ వారితో ఎన్నో పోరాటాలు చేసిన మహానుబావుడాన్నారు. కావున గాంధీజీ ఆశయాలను కొనసాగిస్తామన్నారు. నేటి సమాజంలోని యువత మహనీయుల ఆశయాలను ఆసరాగా తీసుకుని వారి అడుగు జాడలలో నడవలన్నారు. అలాగే గ్రామాలే దేశానికి పట్టుకొమ్మలన్నారు. అనంతరం కార్మికులను సన్మాని ంచారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు,సచివాలయ ఉద్యో గులు,వలంటర్లీ తదితరులు పాల్గొన్నారు.



మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళ్ళుర్పిస్తున్న దృశ్యం

# పాత అనుచరులతో కొత్త పరిచయాలు

## - మాజీ మంత్రి సాకే శైలజానాథ్



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ నేతలు

గార్లదిన్నె, అక్టోబర్ 4 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ మంత్రి సాకే శైలజానాథ్ తన సుడిగాలి పర్యటనలో భాగంగా కాంగ్రెస్ పార్టీ హయాంలో తన వెంట నడిచినటువంటి తన శ్రేయోభిలాషులు అనివార్య కార ణాల వల్ల కాంగ్రెస్ పార్టీని వదిలి వివిధ పార్టీలలో ఉన్నటువంటి తన పాద అనుచరులను రాబోయే ఎన్నికల తరుణంలో తనకు వారి సంపూర్ణ మద్దతు తెలియజేయాలని వారి గృహాల దగ్గరకు వెళ్లి వారిని మార్యద పూర్వకంగా కలిసి రాబోయే ఎన్నికల్లో తనకు మీ సంపూర్ణ మద్దతు తెలియజేయాలని వారిని, వారి అనుచరులకు తెలియ జేయడం జరిగిందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోని రెడ్డి భాస్కర్‌రెడ్డి, ఎల్లప్ప వనమాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# నేడు గార్లదిన్నెలో ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి పర్యటన

గార్లదిన్నె, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలం యర్రగుంట్ల గ్రామంలో గురువారం సింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంల ోపాల్గొంటారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబశివారెడ్డి హాజరవుతారని మండల కన్వీనర్, ఎంపిపి, జెడ్‌పిటిసి, ఎంపిటిసిలు, సర్పంచులు, వైఎస ఆర్‌సిపి ముఖ్య నాయకులు, అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

# సమ్మెలో గ్రామీణ తపాలా ఉద్యోగులు



సమ్మెచేస్తున్న గ్రామీణ తపాలా ఉద్యోగులు

శింగనమల, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం డివిజన్ శింగనమల ఎస్ఓ పరిధిలోని గ్రామీణ తపాల ఉద్యోగులు 4వ తేది బుధవారం ఒ క్క రోజు దేశ వ్యాప్త సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామీణ తపాలా ఉద్యోగులను డిపార్ట్‌మె ంట్‌ఉద్యో గు లుగా గుర్తించాలి, 12/24/36 సీనియర్ ఇంక్రిమెంట్స్ వెంటనే విడుదల చేయాలి, గ్రాడ్యూటీ 5 లక్షలకు పెంచాలి, పెన్షన్ సౌకర్యం కల్పించాలి, అధికారుల వేదింపులు వెంటనే ఆపాలి, జిడిఎస్ ఉద్యోగులకు ఆరోగ్య భీమా కల్పించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న సబ్సి ట్యూట్ జీతాలు వెంటనే ఇవ్వాలన్న డిమాండ్లతో ఒక్కరోజు సమ్మె నిర్వ హించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు అబ్దుల్ నబి, ఉపాధ్య క్షులు సత్యమూర్తి, బాలకృష్ణరెడ్డి, నరేష్, కృష్ణయ్య, సాయికుమార్‌నాయక్, భాగ్య లక్ష్మి, దీపిక తదితర గ్రామీణ తపాలా ఉదో యగులు సమ్మెకు మద్దతు తెలిపారు.

# విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అనంతపురం జిల్లా శౌర్య జాగరణ జిల్లా యాత్ర

అనంతపురం కల్చరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

విశ్వహిందూ పరిషత్ దక్షిణాంధ్ర అనంతపురం జిల్లా శౌర్యజాగరణ జిల్లా యాత్ర సెప్టెంబర్ 30న ప్రారంభమైన విషయం విధితమే ఈ మేకు యాత్ర అక్టోబర్ 14 వరకు కొనసాగనుంది. అనంతపురం నగరంలో శౌర్యజాగరణ యాత్ర తిరుగు ప్రదేశాలు ఈ నెల 9న ఉదయం 8 గంటలకు తాడిపత్రి బస్టా ండ్ నుంచి శ్రీకంఠం సర్కిల్, రాజురోడ్డు, సప్తగిరి సర్కిల్, ఐరన్ బ్రిడ్జి, సంఘమేష్ నగర్, కలెక్టర్ ఆఫీ స్, అశోక్ నగర్, సాయినగర్, మున్సిపల్ ఆఫీస్, క్లాక్ టవర్, కోర్టు రోడ్, అరవిందనగర్, హౌసింగ్ బోర్డ్ సాయంత్రం 5 గంటలకు తదుపరి అభయ ఆంజినేయస్వామి దేవస్థానంకు రాత్రి విడిది. అదే విధంగా 10వ తేది ఉద యం 8:00 గంటలకు రామ్‌నగర్, లక్ష్మినగర్ నుంచి 1వ రోడ్డు, శివా లయం 2వ రోడ్ రామాలయం వీధిగా 3వ రోడ్, సాయిబాబా గుడి మీదుగా 4వ రోడ్ ఆంజినేయస్వామి దేవాలయం, రంగస్వామినగర్, సోమనాథ్‌నగర్, తపోవనం సర్కిల్, బళ్లారి బైపాస్, కళ్యాణదుర్గం రోడ్, పెద్దమ్మ గుడి నుంచి ఆత్మకూరు వరకు కొనసాగనుంది.



యాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

# శ్రావణి రాకతో పొన్న పెళ్లి ఇంట సందడి



నూతన జంటతో బండారు శ్రావణిశ్రీ

గార్లదిన్నె, అక్టోబర్ 4 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల పరిధిలోని కల్లూరు గ్రామంలో ఇటీవల నూత నంగా జరిగినటువంటి శృతి- గణేష్‌ల వివాహంకు హాజరు కాలేకపోయినందున తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బం డారు శ్రావణిశ్రీ తన అభిమాని అయినటువంటి గణేష్ ఇంటికి విచ్చేయడంతో ఒక్కసారిగా ఆమె రాకతో ఆ ఇల్లు మొత్తం ఎంత సందడి చేయడంతోపాటు ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున అక ్కడికి చేరుకుని గణేష్ శృతి దంప తులకు పెళ్లి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సామల రామాంజినేయులు మధు రామాంజినేయ చారి రామానాయుడు(బాబు) నాగే ంద్ర డాక్టర్ ఐ రామకృష్ణ గుత్తా హరి గుజిరి భాస్కర్ శ్రీకాంత్‌రెడ్డి, దూద్ వలి భాష సాయి లోకేష్ కిషోర్ నరేష్ వేణు తరుణ్‌కుమార్, ఆచారి తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్షలో సహిత విద్య విభాగములో ఖాళీగా ఉన్న రిసోర్స్ పర్సన్ (హెచ్ఐ/విఐ) పోస్టులకు దరఖాస్తు చేసుకుని స్టేట్ సమగ్ర శిక్ష ఆఫీస్ విడుదల చేసిన జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థుల సర్టిఫికెట్స్ పరిశీలన ప్రక్రియను సమగ్ర శిక్ష కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంఈఓలు, హెచ్ఎంలతో కూడిన రెండు బృందాలతో సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియ జరిగిందని, మొత్తం 120 మంది అభ్యర్థులకు 101 మంది మాత్రమే హాజరయ్యారని, మిగిలిన 19 మంది గైర్హాజరయ్యారని ఏపిసి వి.నాగరాజు, అసిస్టెంట్ ఐఈడి కోఆర్డినేటర్ షమ తెలిపారు.



సర్టిఫికెట్లను పరిశీలిస్తున్న దృశ్యం

# నారా లోకేష్‌ను కలిసిన వడ్డెర నేతలు

అనంతపురం అర్బన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, యువనేత నారా లోకేష్‌ను ఢిల్లీలో బుధవారం అనంతపురం ఉమ్మడి జిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దళవాయి వెంకటనారా యణ, శ్రీ సత్యసాయి జిల్లా ఉపాధ్యక్షులు వడ్డె సిమెంట్ పోలన్న, తెలు గుదేశం పార్టీ అనంతపురం పార్లమెంట్ అంగన్‌వాడీ అధ్యక్షురాలు దలవాయి రమాదేవి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారతదేశంలో ఏ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి పక్ష నేతలపై అక్రమ కేసులు పెట్టిన ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. ఏ నేరం చేయని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును జైల్లో పెట్టడం సరికాద న్నారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేస్తున్నారన్నారు. రానున్న 2024 ఎన్నికల్లో ప్రజా తీర్పుతో చివరికి న్యాయమే గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు.



నారా లోకేష్‌తో టీడీపీ నేతలు

# సర్టిఫికెట్ల పరిశీలనకు 120 మంది అభ్యర్థులు హాజరు

అనంతపురం న్యూటౌన్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనంతపురం సమగ్ర శిక్షలో సహిత విద్య విభాగములో ఖాళీగా ఉన్న రిసోర్స్ పర్సన్ (ఎంఆర్) పోస్టులకు దరఖాస్తు చేసుకుని స్టేట్ సమగ్ర శిక్ష ఆఫీస్ విడుదల చేసిన జాబితాలో పేర్లు ఉన్న అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలన ప్రక్రియను సమగ్ర శిక్ష కార్యాలయంలో మంగళవారం నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంఈఓలు, హెచ్ఎంలతో రెండు బృందాలు సర్టిఫికెట్ల పరిశీలన జరిగిందని, మొత్తం 144 మంది అభ్యర్థులకు 120 మంది మాత్రమే హాజరయ్యారని, మిగిలిన 24 మంది గైర్హాజరయ్యారని ఏపిసి వి.నాగరాజు, అసిస్టెంట్ ఐఈడి కోఆర్డినేటర్ శమ తెలిపారు. ఈ సర్టిఫికెట్ల పరిశీలన ప్రక్రియను ఏపిసి పరిశీలించారు. బుధవారం టివిఐ/హెచ్ఐలకు దరఖాస్తు చేసుకున్న 120 మంది అభ్యర్థుళ సర్టిఫికెట్ల పరిశీలన జరుగుతుందన్నారు. ఇందుకుగాను దరఖాస్తు సమయంలో సమర్పించిన సర్టిఫికెట్స్ 2 సెట్స్ గేజిట్ అధికారి ధృవీకరణతో, ఆన్‌లైన్‌లో సమర్పించిన దరఖాస్తుతోపాటు హాజరు కావాలని కోరారు.



ఏపిసి వి.నాగరాజు

# మళ్లీ మనదే అధికారం

( మొదటి పేజీ తరువాయి ) మార్కెట్‌యార్డ్ ఛైర్మన్ గోపాల్‌రెడ్డి, మాజీ మార్కెట్ ఛైర్మన్ నాగేశ్వర్‌రెడ్డి, కార్మిక విభాగం జిల్లా ఉపాధ్యక్షుడు పవన్‌కుమార్, బిసి సెల్ జిల్లా అధికార ప్రతినిధి వడ్డే శ్రీనివాసులు, కార్మిక విభాగం రాప్తాడు నియోజకవర్గ అధ్యక్షుడు వడ్డే లింగమయ్య, యువజన విభాగం అధ్యక్షుడు ఆంజనేయులు యాదవ్, ఎంపిపి గుజ్జల వరలక్ష్మి ఈశ్వరయ్య, వైస్ ఎంపిపి చియ్యేడు కృష్ణారెడ్డి, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, జడ్పీటీసి చంద్రకుమార్,మండల కన్వీ నర్లు కదిరిబ్బగారి రాధమ్మ, గోవిం ద్‌రెడ్డి, యూత్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పం చులు భాస్కర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, కృష్ణ య్య, సావిత్రి శ్రీనివాసులు, మూ లి లక్ష్మికళ లోకనాథ్‌రెడ్డి, ఎంపిటీసీలు సోమశేఖర్‌రెడ్డి, మండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, ఛైర్మ న్లు, డైరెక్టర్లు, గృహ సారధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్టోర్ డీలర్లు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలీఎంటీర్లు, అధికారులు పాల్గొన్నారు.

# సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత..!

## - రోడ్డు నిర్మాణానికి భూమిపూజలో మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి రాష్ట్రంలో సంక్షేమంతోపాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత నిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి అన్నారు. వజ్రకరూరు మండలం పీసీ ప్యాపిలి తండా గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మంజూరు అయిన నిధులతో నూతనంగా నిర్మించతలపెట్టిన సిమెంటు రోడ్డుకు ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి మాట్లాడు తూ గడప గడపకు మన కార్యక్రమం నిధులతో పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక సదుపాయాలు మెరుగుపడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో అగ్రి అడ్వైజరీ బోర్డు జిల్లా అధ్యక్షులు రాజశేఖరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మృతి చెందిన వాలంటీర్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వజ్రకరూరు మండలం పీసీ కొత్తకోట గ్రామానికి చెందిన బెస్త లింగమూర్తి కుటుంబాన్ని బుధవారం మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. అంకితభావంతో విధులు నిర్వహిస్తున్న వాలంటర్ లింగమూర్తి మరణం తనను తీవ్రంగా బాధపెట్టిందని ప్రభుత్వం ద్వారా కుటుంబానికి సాయం అందేలా చూస్తానని వాలంటీర్ కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బెస్త కార్పొరేషన్ డైరెక్టర్ కె.వి.రమణ, ఎంఎల్ఓ తేజేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి



వాలంటీర్ కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే


**CHANGE OF NAME**

I, P.Shekhan Banu alias Penukonda Shekhan Bhanu W/o Nazeer Ahmad Khan Penukonda, Residing at D.No. 7/25-A5, Bhagya Nagar, Guntakal, Anantapur (Dist). My originally name is P.Shekhan Banu as Adhar Card and in my Passport my name is mentioned as Penukonda Shekhan Bhanu. I further submit both of my names i.e. **P.SHEKHAN BANU** alias **PENUKONDA SHEKHAN BHANU** are one and same belongs to my name only.

04ATP04_04ATP04.qxd 04-10-2023 PM 10:42 Page 1



# మిమ్మల్ని జగనన్న కడుపులో పెట్టుకుని చూసుకుంటారు

## - గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెబితేనే పింఛన్లు, పథకాలు వచ్చేవి



నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం




రైతులకు అందజేస్తున్న దృశ్యం



ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం



రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

రాప్తాడు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

రాప్తాడు మండలం గొందిరెడ్డిపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి..! పేద, బడుగు, బలహీన వర్గాలు, ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీల బాగోగులను జగనన్న కడుపులో పెట్టుకొని చూసుకుంటున్నారని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు మండలం గొంది రెడ్డిపల్లి గ్రామంలో బుధవారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇందులో భాగంగా సాధారణ డాక్టర్‌తో పాటు ప్రత్యేక వైద్యులు, ఇతర సిబ్బంది గ్రామాలకే వచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. ఆరోగ్యపరంగా ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లు గుర్తిస్తే మెరుగైన వైద్యం కోసం సిఫార్సు చేస్తారు. నేను ఎమ్మెల్యే అయిన తర్వాత గొందిరెడ్డిపల్లికి చెరువుకు ప్రతి ఏటా నీళ్ల ఇస్తు న్నాం. రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ బిజీగా ఉన్నారు. ఇదిలా సంతోషకరం. గత తెలుగుదేశం ప్రభుత్వంలో జన్మభూమి కమిటీ సభ్యులు చెబితేనే పింఛన్లు, పథకాలు వచ్చేవి. డ్వాక్రా రుణాలు, రైతుల రుణాలు మా ఫీ చేస్తామని చెప్పి చేయలేదు. వైఎస్ జగన్ ముఖ్యమంత్రి అయిన తర్వాత కులాలు మతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ ఫలాలు అందిస్తున్నారు. ఎక్కడ రూపాయి అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నేరుగా లబ్దిదా రుల బ్యాంకు ఖాతాలోనే డబ్బులు జమ చేస్తున్నారు. జగనన్న ఇస్తున్న పథకాలపై విస్తృత ప్రచారం జరగాల్సిన అవసరం ఉంది. ఇచ్చింది చెప్పుకోకపోతే అది తప్పు అవుతుంది. చంద్రబాబు దొంగతనం చేశ్శాడు కాబట్టే జైల్లో ఉన్నాడు. దొంగతనం చేసిన వాళ్లు జైల్లో కాక మరి ఎక్కడ ఉంటారు. టిడిపి వాల్లు ఎవరైనా అడిగితే ఇదే మాట నిలదీయండి. చంద్రబాబు లాంటి వారి గురించి ఎక్కడ మాట్లాడుకోవాల్సిన అవసరం లేదన్నారు.

**నూతన భవనాలను ప్రారంభించిన ఎ మ్మెల్యే..** గొందిరెడ్డిపల్లి గ్రామంలో కొత్తగా నిర్మించిన గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ భవనాలను ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోమండల కన్వీనర్లు, ఎంపిపిలు, జడ్పిటిసిలు, వైస్ ఎంపిపిలు, ఎంపిటిసిలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, గృహ సారథులు, మండల నాయకులు, కార్యకర్తలు, వాలెంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆ హోటల్‌లో ఆహారం.. అపాయం

## - అపరిశుభ్రతకు ఆనవాళ్లు.. ప్రజల ఆరోగ్యంతో చెలగాటం - హోటల్ నిర్వాహకుడు అంతులేని నిర్లక్ష్యం - వినియోగ దారులపట్ల దబాయింపు.. తనిఖీలు నిర్వహించిన ఫుడ్ ఇన్స్‌పెక్టర్




శీనా హోటల్



తనిఖీ చేస్తున్న ఫుడ్ ఇన్స్‌పెక్టర్



: ఆహారంలో పురుగులు కనిపిస్తున్న దృశ్యం

కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

ఆహార నాణ్యత ప్రశ్నార్థకంగా మారింది. కల్తీ వ్యాపారం కట్టలు తెంచుకుంటోంది. హోటల్‌లో కనీస శుభ్రత కూడా కానరావడం లేదు. ప్రశ్నించిన వారిపై నిర్వాహకులు ఎదురు తిరుగుతున్నారు. దిక్కుతోచక వినియోగదారులు ఫుడ్ ఇన్స్‌పెక్టర్ అధికారులకు ఫిర్యాదు చేసిన ఘటన కదిరి పట్టణంలో చోటు చేసు కు ంది. పట్టణంలోని శీనా హోటల్‌లో ఆహార పదార్థాలు కల్తీతో పాటు అపరి శుభ్ర వాతావరణంలో ఆహార పదార్థాలను తయారు చేస్తూ ప్రజలను అనారోగ్యం పాలు చేస్తున్నారు. పెరిగిపోయిన నిత్యావసర ధరల కారణంగా నిర్వ హకులు కల్తీ పదార్థాలను అందజేస్తున్నట్లు వినియోగ దారులు ఆరోపిస్తున్నా రు.

**ఆహారంలో పురుగులు :** ఆ హోటల్‌లో ఆహారంలో పురుగులు ఉండటంతో వినియోగ దారుడు ఆవేదన వ్యక్తం చేస్తూ ఇదే విషయాన్ని నిర్వహకున్ని అడిగితే.. ఇష్టం ఉంటే తినండి లేకుంటే ఇక్కడి నుంచి బయల్దేరండని నిర్లక్ష్యంగా సమాధానం చెబు తున్నాడని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హోటల్‌లో ఆహార పదార్థాలకు సంబంధించిన ధరల పట్టికను ఏర్పాటు చేయకపోగా ఇష్టాను సారంగా ధరలు పెంచేసి వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. మిగిలిన ఆహార పదార్థాలను ఫ్రిజ్‌లో నిల్వ ఉంచి ఆ పదార్థాలనే ప్రజలకు అందజే స్తుండటంతో అనారోగ్యం పాలు అవుతు న్నారని పలువురు వాపోయారు.

**హోటల్ నిర్వహకుడు అంతులేని నిర్లక్ష్యం :**

పట్టణంలోని ప్రభుత్వ బాలికల పాఠశాల సమీపంలో శీనా హోటల్ ఏర్పాటు చేసి సంవత్సరాలు అవుతోంది. ఈ హోటల్ నిర్వహకుడు వినియోగదారుల పట్ల నిర్లక్ష్యంగా అంతులేని నిర్లక్ష్యంతో వ్యవహరిస్తున్నారన్న విమర్శలు పట్టణంలో పెద్ద ఎత్తున వ్యక్తం అవుతున్నాయి. తినడానికి వచ్చిన వినియోగ దారులను దబాయిస్తూ పత్రికల్లో రాయలేని బాషలో తిడుతున్నారని ఒక వినియోగ దారుడు ఆవదన వ్యక్తం చేశారు.

**నీటి వసతి లేకున్నా..**

హోటల్‌లో వంటకాలకు ఉపయోగించే పాత్రలు కడిగేందుకు సరైన నీటి సవతి లేకున్నా బకెట్ల నీటితో కడుగుతూ వాటిని మళ్లీ వినియోగించుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆహార పదార్థాలు తినేందుకు వినియోగించే ప్లేట్లతో రోగా లు రావడమే కాకుండా వండేందుకు పాత్రలు కూడా శుభ్రం చేయక పోవడం వల్ల అనారోగ్యం పాల య్యే అవకాశం ఉందని పలువురు వాపోతున్నారు.

**ఫిర్యాదులు అందితే తప్పా..**

ఫిర్యాదులు అందితే తప్పా అధికారులు పట్టి ంచుకోరన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. అపరిశుభ్రత వాతావర ణం తోపాటు వంటనూనె, పిండి పదార్థాలు, తాగునీరు, వ్యర్థాల కూరగా యలతో ఆహార పదార్థాలు తయారవుతున్నాయని సంబంధిత శాఖ అధికా రులకు ఎవరైనా ఫిర్యాదు చేస్తే తప్పా అధికారులు చర్యలు చేపట్టడంలో విఫ లం అయ్యారన్న ఆరోపణలు లేకపోలేదు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధి కారులు పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి హోటల్ నిర్వహకులపై కఠిన చర్య లు చేపట్టాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. దాతోపాటు మరికొన్ని హోటళ్లలో విచ్చల విడిగా ధరలు పెంచేసి కల్తీ ఆహార పదార్థాలను అంద జేస్తున్నారని, వాటిపై కూడా పరిశీలించి చర్యలు చేపట్టాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

**హోటల్‌ను పరిశీలించిన ఫుడ్ ఇన్స్ పెక్టర్ :**

ఆహారంలో పురుగులు , కల్తీ పదార్థాలు అందజేస్తున్నారన్న ఫిర్యాదులు ఆరవడంతో బుధవారం ఫుడ్ ఇన్స్ పెక్టర్ శీనా హోటల్‌ను పరిశీలించడంతో హోటల్‌లో అపరిశుభ్రత ఉండటంతో నిర్వాహకులపై మండి పడ్డారు. గడువు ముగిసిన ఎందుకు రెన్యూవల్ చేసుకోలేదని ప్రశ్నించారు. అనంతరం ఆహార పదార్థాల నమూనాలను సేకరించారు. ఎవరైనా కల్తీ ఆహార పదార్థాలు అందజేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# పివికెకె ఇంజినీరింగ్ కళాశాలకు ప్రతిష్టాత్మక ఎన్‌బిఎ గుర్తింపు



కేక్ కట్ చేస్తున్న దృశ్యం



పల్లె ఉమా విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం



బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సంస్థ (ఎన్‌బిఎ) గుర్తింపు అందజేస్తున్న దృశ్యం

అనంతపురం, అక్టోబర్ 4 ప్రభాతవార్త బ్యూ రో

స్థానిక రుద్రంపేట, అనంతపురం పివికెకె ఇంజినీరింగ్ కళాశాలలో ప్రతి ష్టాత్మక నేషన ల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్ సం స్థ (ఎన్‌బిఎ) గుర్తింపు లభిం చిం ది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ డా.పల్లె కిషోర్ మాట్లా డుతూ.. ఇంజినీరింగ్ సాంకేతిక విద్యా బోధనలో అత్యంత అధునాతన ప్రమాణాలు, నియమ నిబంధనలు పాటిస్తున్న కళాశాలగా పేరు పొందిన పివికెకె ఇన్స్‌ట్యూట్ ఆఫ్ టెక్నాలజీకి ప్రతిష్టాత్మక నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రిడి టేషన్ (ఎన్‌బిఎ) సంస్థ వారు విచ్చేసి, కళాశాల యొక్క బోధనా సిబ్బంది, వారి బోధనా పద్దతులు, కళాశాల యొక్క భవన నిర్మాణాలు, ల్యాబులు, డిజిటల్ లైబ్రేరీ, ప్రాంగణ నియామకాలు ఇలా ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, ప్రతి విధానం జాతీయ -అంతర్జాతీయ ప్రమాణాలకు తీసిపోకుండా నిర్వహిస్తున్నారని తెలిపి, కంప్యూటర్ సైన్స్, మెకానికల్, ఎలెక్ట్రికల్ ఇం జినీరింగ్ విభాగాలకు ఎన్‌బిఎ గుర్తింపు నిచ్చారని, దీనిని బట్టి పివికెకె ఐటి యొక్క సామర్థ్యం, విద్యార్థులు పట్ల అంకితభావం తెలుస్తోందని, ఈ గుర్తి ంపు రావడం కళాశాలకు ఒక గొప్ప మైలురాయి అని, దీని తరువాత మాపై మరింత బాధ్యత పెరిగిందని, అతి త్వరలో న్యాక్ గుర్తింపు కూడా లభించ బోతోందని, తరువాత అటానమస్ హోదా కూడా లభించబో తోందని, దీని కోసం అహర్నిశలు కష్టపడిన బోధనా -బోధనేతర సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. కళాశాల కరస్పాండెంట్ డా.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ.. కృషి -పట్టుదల ఉంటే సాధ్యం కానిది ఈ భూలోకంలో ఏదీ లేదని, ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా చేసుకొని శ్రీ బాలాజీ వి ద్యా సంస్థలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేశానని, వేలాది మం దిని విద్యా వంతులుగా మార్చి ఉపాధి అవకాశాలు కల్పించి మరి వారి బంగారు భవితకు తోడ్పడు తున్నామని, దీన్ని గుర్తించి ఎన్‌బిఎ సంస్థ వారు గుర్తించి ప్రతి ష్టాత్మక ఎన్ బిఎ గుర్తింపు ద్వారా సత్కరించడం చాలా ఆనందాన్ని కలిగి ంచని తెలిపారు. పివికెకె ఐటిలకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపునకు జెఎన్‌టియు అనంతపురం వైస్ ఛాన్స్‌లర్ ఆచార్య రంగ జనార్ధన్, రిజిస్ట్రార్ ఆచార్య శశిధర్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి సింధూర, కేరళ మాజీ డిజిపి శంకర్‌రెడ్డి, యాజమాన్య ప్రతినిధి శ్రీకాంత్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డా.బండి రమేష్‌బాబు, డీన్ డా.సం తోష్‌రెడ్డి, డిప్లమో కళాశాల ప్రిన్సిపాల్ వైభవ్, బాలాజీ విద్యా సంస్థల ప్రిన్సిపాళ్లు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# వాలెంటీర్ కుటుంబానికి ఎమ్మెల్యే అనంత అండ

## - సిఎంఆర్‌ఎఫ్ ద్వారా రూ.5 లక్షల ఆర్థిక సాయం పంపిణీ



వాలెంటీర్ కుటుంబీకులకు రూ.5లక్షల చెక్కు అందిస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటీ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

అనారోగ్యంతో మృతి చెందిన వాలెంటీర్ కుటుంబానికి అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి అండగా నిలిచారు. ఇటీవల నగరంలోని 35వ డివిజన్‌కు చెందిన వాలెంటరీ ప్రశాంతి అనారోగ్యంతో మృతి చెందారు. మృతురాలు కుటుంబీకులను అనంత వెంకటరామిరెడ్డి పరామర్శించి అధైర్య పడవద్దని అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఇచ్చిన మాట మేరకు మృతురాలి కుటుంబ పరిస్థితి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సీఎం ఆర్‌ఎఫ్ ద్వారా రూ.5 లక్షలను మంజూరు చేయించారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నివాసంలో బుధవారం మృతురాలి కుటుంబీకులకు చెక్కును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబీకులు ఎమ్మెల్యేకు, సీఎం జగన్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో వైకాపా సీనియర్ నేత కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, నాయకులు లోకనాథ్‌రెడ్డి, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, నగరాధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# బాబుతో నేను..

## - గొల్లపల్లి రిజర్వాయర్‌లో జలదీక్ష చేపట్టిన బికె.పార్థసారధి



గొల్లపల్లి రిజర్వాయర్‌లో జలదీక్ష చేపట్టిన పార్థసారధి

పెనుకొండ, అక్టోబర్ 4 ప్రభాతవార్త

నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టు, పార్టీ శ్రేణులపై జరిగిన దమనకాండ, జగన్‌రెడ్డి కక్షపూరిత రాజకీయాలకు నిరసనగా బాబుతో నేను కార్యక్ర మంలో బాగంగా 21వ రోజు శ్రీ సత్యసాయి జిల్లా టీడీపీ అధ్య క్షులు బికె.పార్థసారధి ఆధ్వ ర్యంలో పార్టీ శ్రేణులు గొల్లపల్లి రిజర్వాయర్‌లో బుధవా రం జలదీక్ష చేపట్టారు. నియోజకవర్గ పరిశీలకులు నరసిహులు యాదవ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేశవయ్య, చిన్నప్పయ్య, రొద్దం నరసిం హులు, జివిపి నాయుడు, మునిమడుగు వెంకట రాముడు, రాంపురం సర్పంచు శ్రీనివాసులు, గుట్టూరు నాగరాజు, లక్ష్మి నారాయణరెడ్డి, వెంకటగిరి పాలెం శ్రీనివాసులు, మునిమడుగు రమేష్, రామలింగ, నాయకులు, పార్టీ అనుబంధ కమిటీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా వైసిపి ప్రభుత్వం అడుగులు వేస్తోంది

## - ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి



జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే



గడపగడపకు వెలుతున్న నార్పల సత్యనారాయణరెడ్డి

నార్పల రూరల్, అక్టోబర్ 4 ప్రభాతవార్త

దేశంలో ఎక్కడాలేని విధంగా ఏపిలో ప్రభుత్వ వైద్యరంగం విప్లవాత్మక మార్పులతో సామాన్యులకు సైతం కార్పోరేషన్ వైద్యం అందిస్తూ ఆరోగ్యాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు వేస్తోందని శింగనమల ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి బుధవారం అన్నారు. మండలం లోని గూగూడు గ్రామంలో నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వైద్య పరీక్షలు, మందుల వివరాలను స్వయంగా రోగులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి ఒక్క రూ ఆరోగ్యంగా వుండాలనే ఆశయంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపడుతున్నారన్నారు. ప్రతి గ్రామంలో జరిగే వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ మహోన్నతమైన కార్యక్రమంలో ప్రజలకు సేవలందిస్తున్న డాక్టర్లు దేవుళ్లతో సమానమన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారుడు ఆలూరు సాంబశివారెడ్డి, నార్పల సత్య నారాయణరెడ్డి గూగూడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. జగనన్న అందిస్తున్న సేవలు, పథకాలను ప్రతి గడపకు వెళ్లి ప్రజలకు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పివైస్‌చైర్‌పర్సన్ వేదాంతం నాగరత్నమ్మ, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, గూగూడు సర్పంచు రమణ కుమారి, ఎంపిటిసి రాజారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ శివశంకర్‌రెడ్డి, వైద్యాధికారులు, మండల అధికారులు, నాయకులు, సచివాలయం సిబ్బంది, ఎఎన్‌ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టీడీపీ నాయకుల ప్రదర్శన



మాట్లాడుతున్న టిడిపి జిల్లా అధ్యక్షులు బికె.పార్థసారథి, పరిటాల సునీత, శ్రీరామ్

కనగానపల్లి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండల కేంద్రంలో బుధవారం టిడిపి కురుబ సాధికారత నాయకుల ఆధ్వర ్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతి థిగా టిడిపి జిల్లా అధ్యక్షుడు బికె.పార్థసారథి, మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్‌లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. గ్రామంలోని శివా లయం నుంచి పెదయ్య స్వామి దేవాలయం వరకు బాబుతో నేను అనే ప్లకార్డులు పట్టుకుని భారీ ప్రదర్శనతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులకు పోలీసులకు కొద్దిసేపు వాగ్వివాదం చటు చేసుకుంది. అనంతరం బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బికె.పార్థసారథి, పరిటాల సునీత, శ్రీరామ్‌లు మాట్లా డుతూ. . శాంతియుతంగా ర్యాలీ చేస్తుంటే పోలీసులతో అడ్డగించడం మంచి పద్ధతి కాదని అలాగే టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఏ తప్పు చేయకున్నా అధికార పార్టీ నాయకులు అనవసరంగా కేసులు పెట్టి ఇరికించారని విమర్శించారు. న్యాయస్థా నంలో నిరోధషిగా చంద్రబాబు కడిగిన ముత్యం లా బయటికి వస్తారని అన్నారు. ఈ కార్యక్ర మంలో టిడిపి కురుబ సాధికా రత రాష్ట్ర కన్వీనర్ గంగలకుం ట రమణ, నాయకులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో స్కాములు తప్పా అభివృద్ధి నిల్

## - అన్ని వ్యవస్థలను నాశనం చేసిన సైకో ముఖ్యమంత్రి జగన్ - చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారు - నియోజకవర్గ ఇన్‌చార్జ్ కందికుంట వెంకట ప్రసాద్



నిరసన దీక్షలో కందికుంట వెంకట ప్రసాద్, టీడీపీ శ్రేణులు

కదిరి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రాష్ట్రంలో స్కాములు తప్పా అభివృద్ధి శూన్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆరోపించారు. చంద్రబాబు అక్రమ అరెస్టును నిరసిస్తూ బుధవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద 25వ రోజు కంది కుంటతోపాటు టీడీపీనాయకులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ శ్రేణులు తరలి వచ్చి పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. సైకో పోవాలి, సైకిల్‌రావాలి అంటూ నినాదాలు చేస్తూ వైకాపా సర్కారుపై దుమ్మెత్తి పోశారు. అనంతరం కందికుంట వెంకట ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ.. వైకాపా ప్రభుత్వం ప్రజలకు పథకాలు అందజేస్తున్నామని, బడాయి మాటలు చెబుతున్నారని, ఆ పథకంలో కూడా పెద్ద స్కాం చేస్తున్నారని, ఆరోపించారు. అమ్మఒడి లబ్దిదారుల కంటే ఇంకా ఎంతో మంది లబ్దిదారులు ఉన్నప్ప టికీ వారందరికీ డబ్బులు ఇవ్వకుండా ఎగ్గొట్టిన చరిత్ర జగన్‌దని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం వద్ద రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి అప్పులు చేస్తున్నారని ఆరోపించారు. గత ఎన్నికల సమయంలో జగన్ మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్‌గా చెప్పుకొచ్చిన ఆయన ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో విస్మరించారని దు య్యబట్టారు. వారంలో సిపి ఎస్‌ను రద్దు చేస్తామని ప్రగ ల్భాలు పలికి హామీని విస్మరిం చారని, ప్రజలపై పన్నుల రూ పంలో పెనుభారం మోపు తున్నారన్నారు. చంద్ర బాబు, లోకేస్ సభలకు వస్తున్న జనా న్ని చూసి భయపడిన సైకో ముఖ్యమంత్రిని అక్రమంగా అరెస్టు చేశారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వ్యవస్థలను సర్వ నాశనం చేసిన సైకో ముఖ్యమంత్రికి వచ్చే ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెబుతారని, చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటికి వస్తారరి తెలిపారు. ఈ కార్య క్రమంలో నల్లచెరువు మాజీ ఎంపిపి తాటిచెర్ల మాబు సాబ్, నాయకులు డైమండ్ ఇర్ఫాన్, రాజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నేరస్తులకు శిక్షపడడం వల్లే బాధితులకు సరైన న్యాయం

## - జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి



ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి

పుట్టపర్తి, అక్టోబర్ 04, ప్రభాతవార్త

ప్రియారిటీ కేసులలో నిందితులకు శిక్షపడేలా పోలీసు వ్యవస్థ పని చేస్తున్నదని, నేరస్తులకు శిక్షపడడం వల్లే బాధితులకు సరైన న్యాయం జరుగు తుందని ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి తెలిపారు. శ్రీసత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలంలోని ఎర్రజేనుపల్లి గ్రామానికి చెందిన ఇరగదిండ్ల గంగరాజుకు ఫోక్సో కేసులో 10 సంవత్సరాలు జైలుశిక్ష, రెండు వేల జరిమాన విధిస్తూ మంగళవారం తీర్పు వెల్లిడించిన విషయం విధితమే. ఈ సందర్భంగా పోలీసులను అభినందిస్తూ ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆంధ్ర ప్రదేశ్ డిజిపి ఆదేశాల మేరకు ఈ యేడాది ప్రియారిటీ కేసులు 502 స్వీకరించడం జరిగిందని, అందులో 433 కేసులు వివిధ దశలలో కోర్టులో ఉన్నాయని, ఎస్ఐ స్థాయి ఆపై నుండి డిఎస్‌పి వరకు ఒక్కోక్కరూ కొన్ని కేసులు స్వీకరించి కోర్టులో సాక్ష్య లను ప్రవేశపెట్టి నిందితులకు శిక్షపడేలా పోలీస్ వ్యవస్థ పని చేస్తు న్నదని, 15 కేసులలో ఇప్పటికే ముద్దాయిలకు శిక్ష లు అమలుపరుస్తూ కోర్టు తీర్పు వెల్ల డించిందన్నారు. నేరం చేసిన వారు చట్టం నుండి తప్పించుకోలేరన్నారు.

# విధేయతకు పట్టం కట్టిన వైసీపీ

## - వైసీపీ పట్టణ కన్వీనర్‌గా జోజోడే కుమార్ ఎన్నిక - పార్టీ శ్రేణులతో బారీ కాన్వాయ్‌తో గుంతకల్లుకు తరలిన జోజోడే కుమార్ - ఎమ్మెల్యే వైవీఆర్‌కు ఘనసన్మానం



వైసీపీ పట్టణ కన్వీనర్‌గా ఎన్నికైన జోజోడే కుమార్



ఎమ్మెల్యే వైవీఆర్‌ను సన్మానిస్తున్న దృశ్యం.

పామిడి, అక్టోబర్ 04 ప్రభాతవార్త

వైసీపీ ఆవిర్భావం నుండి విధేయుడిగా పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న జోజోడే కుమార్‌ను పట్టణ కన్వీనర్‌గా ఎన్నిక చేసిన అధిష్టానవర్గం విధే యతకు పట్టం కట్టినట్లైంది. వైసీపీ పట్టణ నూతన కన్వీనర్‌గా ఎన్నికైన జోజోడే కుమార్ పార్టీ శ్రేణులు, భావసారక్షత్రీయులతో కలిసి బుధవారం పెద్దఎత్తున భారీ కాన్వాయ్‌తో గుంతకల్లుకు తరలివెళ్ళి ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జోజోడే కుమార్ మాట్లాడుతూ అధినేత జగన్మోహన్‌రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వై.వెంకట్రామిరెడ్డిని గుంతకల్లు ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించటమే నా లక్ష్యం అన్నారు. పార్టీని నమ్ముకున్న వారికి తగిన గుర్తింపు లభిస్తుందని నన్ను పట్టణ కన్వీనర్‌గా నియమించటమే అందుకు నిదర్శనం అంటూ నేను జీవించి ఉన్నంత కాలం పార్టీ గెలుపుకు అలుపెరుగని కృషి చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి, ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజాభ్యున్నతికి పాటుపడుతానని తెలియజేశారు. ఎమ్మెల్యే వై. వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమం త్రి జగన్మోహన్‌రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి ప్రజాభు య్నతి సాధ్యమని తెలిపారు. రాష్ట్రాభివృద్ధి, ప్రజాసంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తున్న జగన్మోహన్‌రెడ్డి అన్ని వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధికి చేయూతనను అందిస్తూ మార్గ దర్శకులుగా మారారని అందువల్ల రాబోవు ఎన్నికల్లో వైసీపీని గెలిపించి ఆయనను మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధు సూదన్‌రెడ్డి, నాయకులు జే.సి.పెన్నయ్య, జగని రవి, అడ్వకేట్ దత్తు, రఘువీర్, హనుమాన్ థియేటర్ నిర్వాహకులు నాగేష్, కొండా శేఖర్, శ్రీనివాసులు, మంజూ థియేటర్ నిర్వాహకులు జయరాం, సురేష్, టి.టి.నాగి తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం

## - జగనన్నకు చెబుదాంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్



సమస్యలు తెలుసుకుంటున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

విడపనకల్లు, అక్టోబర్ 4 ప్రభాతవార్త

స్థానిక సమస్యలకు మండల స్థాయిలోనే పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన మండల స్థాయిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్య క్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ గ్రామ సచివాలయాల ద్వారా ఇప్పటికే అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం లబ్ది అందిస్తోందని, గ్రామస్థాయిలో చిన్న చిన్న అంశాలు ఏవైనా జిల్లా అధికారుల దృష్టికి రానివి జిల్లా కేంద్రానికి రాలేని వారి కొరకు మండల స్థాయిలోనే జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతో ందన్నారు. మండల స్థాయిలో వచ్చిన స్థానిక సమస్యలకు అక్కడి కక్కడే పరిష్కారం చూపే అవకాశం వుంది. సచివాలయాల పరిధిలో కూడా ఏవైనా పరిష్కారం కాని సమస్యలు వుంటే మండల స్థాయి స్పందన కార్యక్రమంలో తెలియచేయవచ్చన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ కోరారు. అనంతరం వివిధ సమస్యలతో వచ్చిన ప్రజల నుండి అర్జీలను జాయిం ట్ కలెక్టర్, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ శ్రీనివాసులు, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, ఆర్డీఒ రవీంద్రలు స్వీకరించి పరిష్కారం కొరకు వాటిని సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేసి సత్వరం పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్య క్రమం లో ఎంపిపి కరణం పుష్పవతి, తహాశీల్దార్ ఈరమ్మ, ఎంపిడిఒ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 174 అరటిచెట్లు నరికివేత



నరికివేసిన అరటిచెట్లు

యాడికి, అక్టోబర్ 4 ప్రభాతవార్త

మండలంలోని లక్షుంపల్లి గ్రామానికి చెందిన బోయ కరిడికొండ కుమార్ అనే రైతుకు చెందిన 174 అరటిచెట్లను బుధవారం గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. కుమార్ తనకున్న రెండు ఎకరాల్లో అరటి పంట సాగుచేశాడు. ఇందులోని 174 అరటిచెట్లను నరికివేసినట్లు బాధితుడు తెలిపాడు. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి గంగయ్య పరిశీలించారు. రైతు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు.